# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 348, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం -21 - ఏప్రిల్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## తిరుమల రెండో ఘాట్ రోడ్డులో అగ్నికి ఆహుతైన కారు



- ఘాట్ రోడ్డులో భాష్యకారుల సన్నిధి వద్ద ఘటన
- కారు ఇంజిన్ నుంచి పొగలు
- అప్రమత్తమై వెంటనే దిగిపోయిన ప్రయాణికులు
- కాసేపట్లో మంటల్లో చిక్కుకున్న కారు

## అమెరికాలో మరోసారి భారీ నిరసనలు..
## ట్రంప్‌కు వ్యతిరేకంగా నినాదాలు



న్యూఢిల్లీ : : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా ఆ దేశ ప్రజలు మరోసారి భారీగా నిరసనలు తెలిపారు. న్యూయార్క్ , వాషింగ్టన్ , చికాగో, లాస్ ఏంజిల్స్ సహా పలు నగరాల్లో వేలాది మంది ఆందోళన కారులు వీధుల్లోకి వచ్చి ప్లకార్డులు ప్రదర్శించారు.

2లో

## జాంబియాలో భారీగా నగదు,
## బంగారంతో భారతీయుడి అరెస్ట్



2లో

- 17 కోట్ల విలువైన డాలర్ నోట్లు, బంగారు కడ్డీలు స్వాధీనం
- దుబాయ్ వెళ్లేందుకు ఎయిర్ పోర్ట్ కు..
- అధికారుల తనిఖీలలో బయటపడ్డ డాలర్లు, బంగారం





## ఏపీ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

- 16,347 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ రిలీజ్
- పాఠశాల విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల చేసిందన్న మంత్రి లోకేశ్
- ఈ మేరకు 'ఎక్స్' వేదికగా నారా లోకేశ్ పోస్ట్
- రాష్ట్రంలో 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి పాఠశాల విద్యాశాఖ తాజాగా నోటిఫికేషన్ విడుదల

# సీఎం చంద్రబాబు 75వ పుట్టిన రోజు
# తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల్లో వేడుకలు

## బాబు-75.. అన్ని వర్గాల నుంచి శుభాకాంక్షల వెల్లువ



- మంత్రుల్లో పవన్ బెస్ట్.. చంద్రబాబు బర్త్ డే స్పెషల్
- విదేశాల్లో కుటుంబసభ్యుల మధ్య సీఎం చంద్రబాబు కేక్ కట్ చేశారు
- దేశంలో ఎంతమంది నాయకులున్నా చంద్రబాబే లెజెండ్
- భవిష్యత్ రంగాలపై దృష్టి సారించి ఏపీ అభివృద్ధికి చంద్రబాబు చేస్తున్న కృషి ప్రశంసనీయమంటూ ఎక్స్‌లో మోదీ ట్వీట్
- మాజీ సీఎం వైఎస్ జగన్. చంద్రబాబు ప్రశాంతమైన, ఆరోగ్యకరమైన జీవితం గడపాలంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు

అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఆహా.. ఏమి అభిమానం.. ఏమి సంబరం.. మీ అభిమానం సల్లగుండా.. అనే రేంజ్‌లో సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు అభిమానులు. పండుగ వాతావరణంలో తమ నాయకుడి బర్త్‌డేను ఎవరికి తోచిన రీతిలో వాళ్లు సెలబ్రేట్ చేసుకున్నారు. అభిమానులు, సెలబ్రిటీలు సైతం తమ అభిమానాన్ని చాటుకున్నారు. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు 75వ పుట్టిన రోజు వేడుకల మిగతా.. 2లో

## చంద్రబాబు అసెంబ్లీ ప్రసంగాలపై పుస్తకాల ఆవిష్కరణ..



అమరావతి : అమరావతిలో చంద్రబాబు అసెంబ్లీ ప్రసంగాలు పుస్తకావిష్కరణ జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ పుట్టిన రోజు సందర్భంగా అసెంబ్లీ కమిటీ హాల్‌లో రెండు పుస్తకాలను రఘురామకృష్ణరాజు, మిగతా.. 2లో

## ఏపీ, తెలంగాణలో ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



- ఏపీ సీఎం చంద్రబాబు 75వ పుట్టినరోజు
- మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో చంద్రబాబు బర్త్‌డే వేడుకలు
- 75 కిలోల కేక్ కట్ చేసిన టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు
- హైదరాబాద్‌లోని ఎన్‌టీఆర్ ట్రస్టు భవన్‌లో సంబరాలు

2లో



## జమ్మూకశ్మీర్‌లో వర్ష బీభత్సం..
## మెరుపు వరదల్లో ముగ్గురు మృతి

న్యూఢిల్లీ : శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో రెండ్రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. రాంబాన్ జిల్లాలో ఆదివారం ఉదయం పలు ప్రాంతాల్లో మిగతా.. 2లో

## పార్లమెంట్ సాక్షిగా మోడీ అబద్దాలు ఇవే.. కాంగ్రెస్ చీఫ్ ఖర్గే హాట్ కామెంట్స్



న్యూఢిల్లీ : బక్సర్: బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కేవలం కుర్చీ కోసమే పార్టీలు మారుతుంటారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు.రాష్ట్రంలో జేడీయూ-బీజేపీ కూటమిని 'అవకాశవాద' కూటమిగా పేర్కొన్నారు. బక్సర్‌లోని దాల్‌సాగర్ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" ర్యాలీలో ఖర్గే ఆదివారంనాడు పాల్గొన్నారు.

## పేద రైతుల కోసమే భూభారతి చట్టం



హైదరాబాద్ : : జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలో శనివారం జరిగిన "భూభారతి 2025" చట్టంపై అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, పౌరసంబంధాల శాఖా మంత్రి మిగతా.. 2లో

# కేసీఆర్ మరోసారి సీఎం కావడం చారిత్రక అవసరం

## ఏప్రిల్ 27వ తేదీ నాడు.. వరంగల్‌కు తరలిరావాలి

- మొన్నటి ఎన్నికల్లో మనం ఓడిపోవడంతో మనకు జరిగిన నష్టం తక్కువ..
- కానీ మన ఓటమితో తెలంగాణ సమాజానికి ఎక్కువ నష్టం జరిగింది
- నెగిటివ్ పాలిటిక్స్ తప్ప బీజేపీ చేసిందేమీ లేదు
- కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామని ఎవరన్న అనుకుంటే అది వారి అజ్ఞానం
- ప్రపంచ ర్యాంకుల్లో వివిధ రంగాల్లో వెనక్కి పోతున్నాం.
- తెలంగాణకు సంబంధించినంత వరకు అటు కాంగ్రెస్ ఇటు బీజేపీ రెండు శత్రువులే అని కేటీఆర్



2లో

హైదరాబాద్ : రాబోయే ఎన్నికల్లో మనం గెలవడం మన కోసం కాదు.. తెలంగాణ సమాజానికి మళ్లీ తిరిగి కేసీఆర్‌ను సీఎం చేసుకోవడం చారిత్రక అవసరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాల్సిన బాధ్యత తెలంగాణ సమాజంపై ఉంది. కచ్చితంగా ఏప్రిల్ 27వ తేదీ నాడు.. వరంగల్‌కు తరలిరావాలి అని కేటీఆర్ పిలుపనిచ్చారు. తెలంగాణ భవన్‌లో రాజేంద్ర నగర్ ఇంచార్జ్ పటోళ్ల కార్తీక్ రెడ్డి అధ్యక్షతన మిగతా.. 2లో

## ఇలాగైతే పార్లమెంటును మూసేయవచ్చంటూ బీజేపీ ఎంపీల వ్యాఖ్య.. తమకు సంబంధం లేదన్న ఆ పార్టీ చీఫ్ నడ్డా



2లో

- సుప్రీంకోర్టుపై కొనసాగుతున్న బీజేపీ ఎంపీల దాడి
- అత్యున్నత న్యాయస్థానంపై బీజేపీ నేతలు నిషికాంత్ దూబే, దినేశ్ శర్మ విమర్శలు
- అవి వారి వ్యక్తిగత వ్యాఖ్యలని..
- వాటితో పార్టీకి సంబంధం లేదన్న నడ్డా

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టుపై బీజేపీ నేతల దాడి కొనసాగుతోంది. ఆ పార్టీ ఎంపీలు నిషికాంత్ దూబే, దినేశ్ శర్మ చేసిన సంచలన వ్యాఖ్యలపై మిగతా.. 2లో

## 'ఇంటెలెక్చువల్స్ కోసం ప్రపంచం భారత్ వైపు చూస్తోంది'



హైదరాబాద్: కంపెనీల సెక్రటరీలు దేశ కార్పొరేట్ రంగానికి రూపు రేఖలు తీసుకు రావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. దేశ విదేశీ పెట్టుబడిదారులు మనదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని, అందుకే మన దేశం గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్‌గా వడివడిగా ముందుకు సాగుతోందన్నారు.

## ఓల్డ్ సిటీలో ఎక్కడైనా అంబేద్కర్ విగ్రహం పెట్టారా..?



హైదరాబాద్ : : పెద్దపల్లిలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ, ఎంఐఎం పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన స్థలంలో దారుసలామ్ మీటింగ్ పెట్టడం అన్యాయమే కాదు, పేద ముస్లింలకు గుణపాఠం చెబుతోందని మండిపడ్డారు.

ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు కలిసి పేద ముస్లింల పొట్ట కొట్టే విధంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. వక్ఫ్ బిల్లును పేద ముస్లింల కోసం తీసుకువచ్చినట్లు చెప్పిన సంజయ్, మిగతా.. 2లో

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
సోమవారం - 21 - ఏప్రిల్ - 2025

## తిరుమల రెండో ఘాట్ రోడ్డులో అగ్నికి ఆహుతైన కారు

అమరావతి : తిరుమల కొండపైకి వెళ్లే ఘాట్ రోడ్డులో నేడు ఓ కారులో ఆకస్మికంగా మంటలు చెలరేగి పూర్తిగా కాలిపోయింది. కారులోని ప్రయాణికులు సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది.వివరాల్లోకి వెళితే.. తిరుమల రెండో ఘాట్ రోడ్డులోని భాష్యకారుల సన్నిధి వద్ద మోకాళ్ల మెట్ల సమీపంలో ప్రయాణిస్తున్న ఒక కారు ఇంజిన్ భాగం నుంచి అకస్మాత్తుగా దట్టమైన పొగలు రావడం ప్రారంభమైంది. దీనిని గమనించిన కారులోని ప్రయాణికులు వెంటనే అప్రమత్తమై వాహనాన్ని నిలిపివేసి కిందకు దిగారు. వారు దిగిన కొద్ది క్షణాల్లోనే కారులో మంటలు పెద్దవిగా వ్యాపించి, వాహనాన్ని పూర్తిగా చుట్టుముట్టాయి. చూస్తుండగానే కారు మంటల్లో దగ్ధమైంది. సమాచారం అందుకున్న తిరుమల అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే కారు చాలా భాగం కాలిపోయినప్పటికీ, మిగిలిన మంటలను వారు ఆర్పివేశారు. ఈ సంఘటన కారణంగా ఘాట్ రోడ్డులో వాహనాల రాకపోకలకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. పోలీసులు మరియు అగ్నిమాపక సిబ్బంది కారును పక్కకు తొలగించి, ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

## అమెరికాలో మరోసారి భారీ నిరసనలు..
## ట్రంప్‌కు వ్యతిరేకంగా నినాదాలు

మొదటి పేజి తరువాయి

అధ్యక్ష భవనమైన వైట్ హౌస్ ఎదుట కూడా ఆందోళనలు నిర్వహించారు. ట్రంప్ నకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ట్రంప్ పౌర హక్కులు, చట్ట నియమాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. సుంకాలు, ఉద్యోగాల తొలగింపుల వంటి నిర్ణయాలు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఉద్యమానికి '50501' అని పేరు పెట్టారు. అంటే 50 నిరసనలు, 50 రాష్ట్రాలు, 1 ఉద్యమం అని పిలుపునిచ్చారు.

'అమెరికాలో రాజులు లేరు'

నిరసనల్లో భాగంగా ప్రజలు వివిధ రకాల నినాదాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించారు. 'అమెరికాలో రా జులు లేరు', 'ఫ్యూడల్ యుగం ముగిసింది', అని బోర్డులు చూపిస్తూ నినాదాలు చేశారు. అంతేగాక గత నెలలో అరెస్టైన పాలస్తీనా అనుకూల విద్యార్థి మహమూద్ ఖలీల్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉక్రెయిన్, గాజా యుద్ధాలపై ట్రంప్ వైఖరి మార్చుకోవాలని తెలిపారు. ట్రంప్‌కు వ్యతిరేకంగా నిరసనలు తెలపడం ఇది రెండో సారి. అంతకుముందు ఏప్రిల్ 5న కూడా దేశ వ్యాప్తంగా ఆందోళన చేపట్టారు. కాగా, అమెరికా అధ్య క్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక పలు సంచలన నిర్ణయాలు తీసుకుంటున్న విషయం తెలి సిందే. ప్రభు త్వ ఉద్యోగులను జాబ్ నుంచి తీసేయడం, వలస దారులపై కఠిన చర్యలు తీసుకోవడం, ప్రతీ కార సుం కాలు విధించడం సహా పలు డిసిషన్స్ తీసుకున్నారు. ఇమ్మిగ్రేషన్ నిబంధనల్లోనూ పలు మార్పులు తీసు కురావడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన విధానాలపై ప్రజలు అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది.

## జాంబియాలో భారీగా నగదు,
## బంగారంతో భారతీయుడి అరెస్ట్

న్యూఢిల్లీ : భారీ మొత్తంలో నగదు, బంగారాన్ని అక్రమంగా దుబాయ్ తరలించేందుకు యత్నించిన ఒక భారతీయ పౌరుడిని అరెస్టు చేసినట్లు జాంబియా కస్టమ్స్ అధికారులు వెల్లడించారు. కెన్నెత్ కౌండా అంతర్జాతీయ విమానాశ్రయంలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. నిందితుడి నుంచి సుమారు రూ. 17 కోట్లకు పైగా విలువైన అమెరికన్ కరెన్సీ, సుమారు 5 లక్షల డాలర్ల విలువచేసే బంగారు కడ్డీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. జాంబియా అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. దుబాయ్ వెళ్లేందుకు 27 ఏళ్ల భారతీయ పౌరుడు భారీ లగేజీతో కెన్నెత్ కౌండా ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు వచ్చాడు. ఈ క్రమంలో విమానాశ్రయంలోని అధికారుల బృందం తనిఖీలు నిర్వహించగా, అతడి వద్ద భారీ మొత్తంలో విదేశీ కరెన్సీ, బంగారం బయటపడిందని జాంబియా డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిషన్ (డీఈసీ) తెలిపింది. 23.2 లక్షల డాలర్ల (సుమారు రూ.17.07 కోట్లు) నగదు, 5 లక్షల డాలర్ల (సుమారు రూ.4.17 కోట్లు) విలువ చేసే ఏడు బంగారు కడ్డీలను స్వాధీనం చేసుకున్నట్లు డీఈసీ పేర్కొంది.

నగదు మొత్తం 100 డాలర్ల నోట్ల రూపంలో ఉంది. ఈ నోట్ల కట్టలను రబ్బర్ బ్యాండ్లతో కట్టి, ఒక నల్ల బ్యాగులో ఉంచి, ఆ బ్యాగును మరో పెద్ద సూట్‌కేస్‌లో పెట్టి తరలించేందుకు నిందితుడు ప్రయత్నించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై లోతైన దర్యాప్తు కొనసాగుతోందని డీఈసీ స్పష్టం చేసింది. అంతర్జాతీయ స్థాయిలో వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని డీఈసీ అధికారులు హెచ్చరించారు. దక్షిణాఫ్రికా దేశమైన జాంబియాలో రాగి, బంగారం వంటి ఖనిజ నిల్వలు సమృద్ధిగా ఉన్నప్పటికీ, దేశ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. ప్రపంచ బ్యాంకు గణాంకాల ప్రకారం.. దేశ జనాభాలో 60 శాతానికి పైగా ప్రజలు పేదరికంలో జీవిస్తున్నారు. కాగా, గత ఏడాది కూడా జాంబియాలో ఆయుధాలు, 127 కిలోల బంగారం, 5.7 మిలియన్ డాలర్ల నగదుతో ప్రయాణిస్తున్న విమానంతో సహా ఐదుగురు ఈజిప్షియన్లను అరెస్టు చేసిన ఉదంతం అప్పట్లో సంచలనం సృష్టించింది. అయితే, వారిపై మోపిన గూఢచర్యం ఆరోపణలను ప్రాసిక్యూటర్లు ఉపసంహరించుకోవడంతో వారు విడుదలయ్యారు. తాజా ఘటనతో విమానాశ్రయంలో నిఘా మరింత కట్టుదిట్టం చేశారు.

## చంద్రబాబు అసెంబ్లీ ప్రసంగాలపై పుస్తకాల ఆవిష్కరణ..

మొదటి పేజి తరువాయి

కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు ఆవిష్కరించారు. చంద్రబాబు తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో చేసిన ప్రసంగాలకు సంబంధించి, రెండు పుస్తకాలను జయప్రద ఫౌండేషన్ ప్రచురించింది. ఈ కార్యక్రమంలో పుస్తక రూపకర్త టీడీ జనార్ధన్ మాట్లాడారు. ఐటీ విప్లవం వచ్చిన వెంటనే తెలుగు జాతికి దీని ఫలాలు అందించాలని భావించిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని పుస్తక రూపకర్త టీడీ జనార్ధన్ అన్నారు. కంప్యూటర్ కూడు పెడుతుందా అని అప్పట్లో తప్పుడు ప్రచారం చేయడంతో ఓ ఎన్నికల్లో కూడా ఆయన ఓడిపోయారని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు నాడు చేసిన కృషి వల్ల ప్రతి రైతు, ప్రతికూలీ, ప్రతి కార్మికుడి ఇంట్లో ఓ ఐటీ ఉద్యోగి వచ్చారని వెల్లడించారు. వారు అమెరికాలో ఉద్యోగాలు చేస్తూ తల్లితండ్రులకు పంపిస్తూ ఇటు రాష్ట్ర సంపదని పెంపొందిస్తున్నారన్నారు. ఇప్పుడా హైదరాబాదు సంపద ఉపాధి కేంద్రంగా మారింది అలాగే అమరావతి కూడా మనకు నిర్మితం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు లేకపోతే ఆంధ్ర రాష్ట్రంలో విద్యుతే లేదు అంధకారమే ఉండేదన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మొత్తం 19 మంది ముఖ్యమంత్రులు పరిపాలించారని..

ఒక్క చంద్రబాబు నాయుడు మాత్రమే 15వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని సాధించారని కొనియాడారు. "చంద్రబాబు పాలనుకొచ్చే నాటికి కేవలం 5000 మెగావాట్లు మాత్రమే ఉండేది. తరువాత వచ్చిన వారంతా 2000 మెగావాట్లు మాత్రమే అదనంగా చేయగలిగారు. వ్యవసాయం పరిశ్రమలు ఏది అభివృద్ధి చెందాలన్నవిద్యుత్ తప్పనిసరి. నదులు అనుసంధానం గురించి మాట్లాడిన ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు, చంద్రబాబు మాత్రమే. చంద్రబాబు వ్యవసాయం దండగ అన్నారని గాలి ప్రచారం చేశారు. ఆధారం చూపాలని అడిగితే నేటికీ తేలేకపోయారు. అందుకే నిజాలు మనం మాట్లాడకపోతే అబద్ధాలు రాజ్యమేలుతాయి. ప్రచార యుద్ధం ముందు గెలిస్తేనే అసలు యుద్ధం గెలుస్తాం. 95లో ముఖ్యమంత్రిగా ఫైళ్ళ క్లియరెన్స్, క్లీన్ అండ్ గ్రీన్, వంటి అనేక కాన్సెప్టను తీసుకొచ్చారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేసిన ప్రసంగాలన్నీ ఒక పుస్తకంలో ప్రచురించాము. ప్రతిపక్ష నేతగా ఉండి బాబ్లీలో పోరాటం చేసి మహారాష్ట్రలో జైలుకు కూడా వెళ్లారు. ఇలాంటివన్నీ పుస్తకంలో రాయకపోతే భావితరాలకు ఎలా తెలుస్తుంది." అని జనార్ధన్ వెల్లడించారు.

## ఏపీ, తెలంగాణలో ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో సీబీఎన్ జన్మదిన వేడుకలను టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయాల్లో నేతలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే పార్టీ ఆఫీసుల్లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్నారు. మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు చంద్రబాబు బర్త్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏకంగా 75 కిలోల కేక్ ను కట్ చేయడం విశేషం. ఈ వేడుకల్లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి అచ్చెన్నాయుడు, వర్ల రామయ్య, అశోక్ బాబు, టీడీ జనార్ధన్, ఏవీ రమణ, నన్నపనేని రాజకుమారి, వీవీవీ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విజినరీ లీడర్ చంద్రన్న పేరిట ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను నేతలు వీక్షించారు. హైదరాబాద్‌లోని ఎన్‌టీఆర్ ట్రస్టు భవన్‌లో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఏపీ మాజీ మంత్రి సోమిరెడ్డి, టీటీడీ బోర్డు సభ్యుడు నర్సిరెడ్డి, పార్టీ నేత అరవింద్ కుమార్ గౌడ్, నందమూరి సుహాసిని హాజరయ్యారు. అటు తిరుమల అలిపిరి మార్గంలో కూడా టీడీపీ కార్యకర్తలు ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఇక చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా ఆయనకు సోషల్ మీడియా వేదికగా బర్త్‌డే విషెస్ వెల్లువెత్తుతున్నాయి. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## ఓల్డ్ సిటీలో ఎక్కడైనా అంబేద్కర్ విగ్రహం పెట్టారా..?

మొదటి పేజి తరువాయి

"బడాబాబులు, బడా చోర్లు కలిసి హైదరాబాద్లో పెద్ద మీటింగ్ పెట్టారు. ఎవరి కోసం? పేదల కోసం కాదు!" అని తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. అలాగే, బాబా సాహెబ్ అంబేద్కర్ పై అవమానం చేసిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. "ఎంఐఎం ఏదైనా ఒక్కసారైనా అంబేద్కర్ జయంతి, వర్ధంతి చేసింది? ఓల్డ్ సిటీలో ఎక్కడైనా అంబేద్కర్ విగ్రహం పెట్టారా?" అంటూ ప్రశ్నించారు. వక్ఫ్ భూములపై వివరణ ఇస్తూ, "హర్యానాలో సిక్కుల దేవాలయం, రైల్వే స్టేషన్, పార్లమెంటు భవనాలపై వక్ఫ్ హక్కులు అంటున్నారు. అయోధ్యలో రాముడి పుట్టిన స్థలానికి ఆధారం అడుగుతున్నారు. మీ జాతికి ఒక న్యాయం, మా జాతికి ఇంకో న్యాయమా?" అని కేంద్ర మంత్రి నిలదీశారు. సుప్రీంకోర్టుపై తమకున్న నమ్మకాన్ని వ్యక్తం చేసిన బండి సంజయ్, "మేము ఎప్పటికీ సుప్రీంకోర్టుకు వ్యతిరేకంగా వెళ్లం," అని అన్నారు. తెలంగాణ సీఎం విదేశీ పర్యటనలపై సెటైర్లు వేసిన సంజయ్, "జపాన్, దావోస్ వెళ్లి లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని చెబుతున్నారు. వాటిలో ఒక్కటి అన్న చూపించండి," అని సవాల్ విసిరారు. ఇకపోతే, ఇటీవల వడగళ్ల వానలతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని పేర్కొన్న ఆయన, "ఎంత మంది రైతులకు పరిహారం ఇచ్చారు? గతంలో ఎంత ఇచ్చారు? ఇప్పుడేం చేస్తున్నారు?" అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతులను ఆదుకోవాలంటూ డిమాండ్ చేశారు.

## సీఎం చంద్రబాబు 75వ పుట్టిన రోజు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల్లో వేడుకలు



సంబరాలను అంబరాన్నంటించారు తెలుగు తమ్ముళ్లు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల్లోని చంద్రబాబు అభిమానులు, టీడీపీ కార్యకర్తలు వేడుకలు చేసుకున్నారు. విదేశాల్లో కుటుంబసభ్యుల మధ్య సీఎం చంద్రబాబు కేక్ కట్ చేశారు. పార్టీ జాతీయ కార్యాలయంలోనూ ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నారు. చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు ప్రధాని మోదీ. చంద్రబాబు తనకు మంచి స్నేహితుడన్నారు. భవిష్యత్ రంగాలపై దృష్టి సారించి ఏపీ అభివృద్ధికి చంద్రబాబు చేస్తున్న కృషి ప్రశంసనీయమంటూ ఎక్స్‌లో మోదీ ట్వీట్ చేశారు. రాష్ట్ర ప్రగతి పునర్జీవింప చేయడం చంద్రబాబుకే సాధ్యమన్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్. పాలనాదక్షునికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలంటూ.. విషెశ్ చెప్పారు. చంద్రబాబు వ్యవస్థలను నడిపే విధానం స్ఫూర్తిదాయకమన్నారు పవన్. చంద్రబాబు అంటేనే లెజెండ్. తనకు స్ఫూర్తిదాయకం కూడా ఆయనే అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు మంత్రి లోకేష్. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్. చంద్రబాబు ప్రశాంతమైన, ఆరోగ్యకరమైన జీవితం గడపాలంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు జగన్. తెలుగు ప్రజల ప్రగతికి మార్గనిర్దేశకుడిగా, ఆధునిక ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి శిల్పిగా, రాజకీయాల్లో నైతికతకు ప్రతీకగా నిలిచిన చంద్రబాబుకి జన్మదిన శుభాకాంక్షలు అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు ఎమ్మెల్యే బాలయ్య. ఎన్నో విప్లవాత్మక మార్పులను చూచించి.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా చేస్తున్న దీక్ష ప్రతి తరానికీ ప్రేరణగా నిలుస్తుందన్నారు. చంద్రబాబు అసెంబ్లీ ప్రసంగాల పుస్తకావిష్కరణ కూడా జరిగింది. చంద్రబాబు నిత్య విద్యార్థని అన్నారు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు. నారా అంటే రాజకీయ డిక్షనరీ. చంద్రబాబు నిరంతరం ప్రజల కోసమే ఆలోచిస్తారంటూ కొనియాడారు టీడీపీ నేతలు. విజయవాడలో చంద్రబాబు భారీ కటౌట్‌కు పూలాభిషేకం నిర్వహించి.. టీడీపీ నేతలు కేక్ కట్ చేశారు. దేశంలో ఎంతమంది నాయకులున్నా చంద్రబాబే లెజెండ్ అన్నారు బుద్ధా వెంకన్న. సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను తిరుమలలో ఘనంగా నిర్వహించారు టీడీపీ నేతలు. అఖిలాండం దగ్గర టీడీపీ నేత శ్రీధర్ వర్మ 750 కొబ్బరి కాయలు కొట్టారు. ఏడున్నర కిలోల కర్పూరం వెలిగించి పూజలు చేశారు. చంద్రబాబు లాంటి నాయకుడు లభించడం తెలుగువారి అదృష్టమన్నారు మెగాస్టార్ చిరంజీవి. కృషి, పట్టుదల, అంకిత భావం ఉన్న గొప్ప నాయకులు చంద్రబాబు. ఆయన కనే కలలు నెరవేర్చే శక్తిని ప్రసాదించాలని దేవుడిని ప్రార్థిస్తున్నానంటూ చిరంజీవి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మోహన్‌బాబు, రాఘవేంద్రరావు, సోనూసూద్, నాగవంశీ, గోపీచంద్ మలినేని సహా అనేక మంది సినీ ప్రముఖులు చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. విజన్ 2047 థీమ్‌తో విశాఖ సాగరతీరంలో రూపొందించిన సీఎం చంద్రబాబు సైకత శిల్పం విశేషంగా ఆకట్టుకుంటుంది. V.M.R.D.A చైర్ పర్సన్ ప్రణవ గోపాల్ ఈ సైకత శిల్పాన్ని రూపొందించారు. నరసింహం అనే కళాకారుడు ఈ సైకత శిల్పాన్ని అందంగా తీర్చిదిద్దారు.

## ఏపీ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

అమరావతి : ఏపీ ప్రభుత్వం మెగా డీఎస్సీ-2025 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. రాష్ట్రంలో 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి పాఠశాల విద్యాశాఖ తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసిందని మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. ఈ మేరకు నోటిఫికేషన్ షెడ్యూల్‌ను కూడా ఆయన పంచుకున్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని లోకేశ్ పేర్కొన్నారు. దరఖాస్తు పోర్టల్స్ (https:// cse.ap.gov.in, https:// apdsc.apcfss.in)తో పాటు సజావుగా దరఖాస్తు ప్రక్రియ కోసం ఒక వీడియోను షేర్ చేశారు. ఈ సందర్భంగా ఆశావహులందరికీ మంత్రి లోకేశ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక మెగా డీఎస్సీకి సంబంధించిన పూర్తి సమాచారం, పరీక్షా షెడ్యూల్, సిలబస్, టీచర్ పోస్టుల వివరాలు, సంబంధిత జీఓలు, సహాయ కేంద్రాల వివరాలు పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో ఇవాళ ఉదయం 10 గంటల నుంచి అందుబాటులో ఉంచినట్లు డైరెక్టర్ విజయరామరాజు వెల్లడించారు.

మే 15వరకు దరఖాస్తులు

ఏప్రిల్ 20 నుంచి మే 15వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. మే 20 నుంచి నమూనా పరీక్షలు నిర్వహిస్తారు. మే 30 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జూన్ 6 నుంచి జూలై 6 వరకు సీబీటీ విధానంలో పరీక్షలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకున్నామని మంత్రి నారా లోకేష్ చెప్పారు. డీఎస్సీ అభ్యర్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు లోకేష్. అన్ని పరీక్షలు పూర్తయిన రెండో రోజున ప్రాథమిక 'కీ' విడుదల చేస్తారు. ఆ తర్వాత ఏడు రోజులపాటు అభ్యంతరాలను స్వీకరిస్తారు. అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసిన ఏడు రోజుల తర్వాత తుది 'కీ' విడుదల చేస్తారు. ఆ తర్వాత వారం రోజులకు మెరిట్ జాబితా ప్రకటిస్తారు. మెగా డీఎస్సీకి సంబంధించిన పూర్తి సమాచారం, సంబంధిత జీవోలు, ఉపాధ్యాయ పోస్టుల వివరాలు, పరీక్ష షెడ్యూల్, సిలబస్, సహాయ కేంద్రాల వివరాలు పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు.

## జమ్మూకశ్మీర్‌లో వర్ష బీభత్సం.. మెరుపు వరదల్లో ముగ్గురు మృతి

మొదటి పేజి తరువాయి

మెరుపు వరదల కారణంగా ముగ్గురు మృతి చెందారు. సుమారు 200 మందిని సహాయక సిబ్బంది రక్షించింది. నశ్రీ, బనిహాల్ మధ్య సుమారు డజను ప్రాంతాల్లో భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటంతో వాహనాల రాకపోకలను రద్దు చేసారు.

'జంధ్యం వివాదం'లో ఇద్దరు హోంగార్డుల సస్పెన్షన్

రాంబాన్ జిల్లా సెరి బగ్నా గ్రామంపై ఉరు ములు, మెరుపులతో భారీ వర్షాలు విరుచుకుపడటంతో అఖిక్ అహ్మద్, మహమ్మది సాఖిబ్ సోదరులతో సహా ముగ్గురు ముగ్గురు మృతి చెందినట్టు అధికారులు చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగం ఎస్‌డీఆర్‌ఎఫ్‌తో ముమ్మరంగా సహాయక కార్యక్రమాలు చేపడుతోంది. చంబా సేరీ గ్రామంలో ముగ్గురు చిన్నారులు వరద నీటిలో చిక్కుకుపోవడంతో వారిని సురక్షితంగా బయటకు తెచ్చేందుకు చర్యలు చేపట్టారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానల కారణంగా చీనాబ్ వంతెన సమీపంలోని ధరంకుండ్ గ్రామాన్ని వరదలు ముంచెత్తినట్టు అధికారులు తెలిపారు. పలు వాహనాలు కొట్టుకుపోగా, ఇళ్లలో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తలించేదుకు సహాయక బృందాలు శ్రమిస్తున్నాయి. జమ్ము-శ్రీనగర్ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడటంతో 50కి పైగా వాహనాలు నిలిచిపోయాయి. అక్కడి టన్నల్ ముందు కొండచరియలు విరిగిపడటంతో సహాయక చర్యల్లో ఆటంకం తలెత్తింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లనుంచి బయటకు రావద్దని అధికారులు హెచ్చరించారు.

రెండు రోజుల్లో ఐదుగురు మృతి

జమ్మూలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. శనివారం రాత్రి పిడుగు పాటుకు ఒక మహిళతో సహా ఇద్దరు గాయపడ్డారు. ధరంకుండ్ గ్రామంలో మెరుపు వరదలతో తీవ్ర నష్టం జరిగిందని, సుమారు 40 ఇళ్లు దెబ్బతిన్నాయని అధికారులు తెలిపారు.

సీఎం స్పందన

కాగా, మెరుపు వరదలు, కొండచరియలు భయోత్పాతం సృష్టిస్తుండటంతో పరిస్థితిని అంచనా వేసేందుకు జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అధికారులతో అత్యున్నత స్థాయి సమావేశం నిర్వహించారు. కేంద్ర మంత్రి, ఉదంపూర్ ఎంపీ జితేంద్ర సింగ్ స్పందిస్తూ, డిప్యూటీ కమిషనర్ బషీర్-ఉల్-హక్ చౌదరితో తాను సంప్రదింపులు జరుపుతున్నానని, సహాయక చర్యలకు తగిన సాయం అందిస్తున్నామని చెప్పారు. అవసరమైతే తన నిధులను కూడా కేటాయిస్తానని చెప్పారు. ఇది భయాందోళనలకు గురికావాల్సిన సమయం కాదని, ప్రకృతి వైపరీత్యాన్ని సమష్టిగా ఎదుర్కోవాలని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన తెలిపారు.

## పార్లమెంట్ సాక్షిగా మోడీ అబద్దాలు ఇవే..
## కాంగ్రెస్ చీఫ్ ఖర్గే హాట్ కామెంట్స్



మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది చివర్లో బీహార్‌లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వాన్ని అధికారం నుంచి తప్పించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ద"నితీష్ కుమార్, బీజేపీ మధ్య పొత్తు అవకాశవాద పొత్తు. ఇది రాష్ట్ర ప్రజలకు మేలు చేసేది కాదు. నితీష్ కుమార్ కేవలం కుర్చీ (సీఎం సీటు)కోసమే పార్టీలు మారుతుంటారు. మహాత్మాగాంధీ హంతకుల ఐడియాలజీ కలిగిన వారితో ఆయన చేతులు కలిపారు" అని ఖర్గే విమర్శించారు. ఇటీవల ముగిసిన పార్లమెంటు సమావేశాలను ఆయన ప్రస్తావిస్తూ, అభివృద్ధి అంశాలపై కంటే విభజన అంశాలపైనే ప్రభుత్వం ఎక్కువగా దృష్టి సారించిందని చెప్పారు. పార్లమెంటు సెషన్‌లో ఎక్కువ సమయం వక్ఫ్ బిల్లుపై చర్చతోనే నడిచిందన్నారు. హిందువులు, ముస్లింల గురించి మాట్లాడి ప్రజలను తప్పదారి పట్టిస్తే ఓట్లు పడతాయనే అభిప్రాయంతో మోదీ, బీజేపీ నేతలు ఉంటారని, ఇక పనిచేయాల్సిన అవసరం ఏముందని ఖర్గే ప్రశ్నించారు.

మోదీ ఇస్తామన్న ఆర్థిక ప్యాకేజీ ఏమైంది?

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏడాది క్రితం ఇచ్చిన వాగ్దానం ఏమైందని ఖర్గే నిలదీశారు. "2015 ఆగస్టు 15న బీహార్‌కు రూ.1.25 లక్షల కోట్ల ఆర్థిక ప్యాకేజీ ఇస్తామని ప్రధాన మంత్రి ప్రకటించారు. ఆ సంగతేమిటని నితీష్ కుమార్‌ను రాష్ట్ర ప్రజలు నిలదీయాలి. మోదీ అబద్ధాల ఫ్యాక్టరీ నడుపుతున్నారు" అని ఖర్గే విమర్శించారు. ఇందుకు సంబంధించిన వీడియోను సభికులకు చూపించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మహాకూటమికి ప్రజలు ఓటు వేయాలని కోరుతూ ఖర్గే తన ప్రసంగాన్ని ముగించారు.

నేషనల్ హెరాల్డ్ కేసుపై..

నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇటీవల ఛార్జిషీటు నమోదు చేయడాన్ని కూడా ఖర్గే ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా టార్గెట్ చేసేందుకే ఇలా చేశారని, తమ నాయకులు వీటికి బెదిరిపోరని, దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ తన ప్రాణాలను అర్పించారని అన్నారు. పేదలకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ వ్యతిరేకమని, మెరుగైన సమాజం కోసం వారెప్పుడూ ఆలోచించరని, కులం, మతం పేరుతో సమాజాన్ని విడగొట్టాలని చూస్తాయని విమర్శించారు. వక్ఫ్ బిల్లును ఆమోదించడం వెనుక మతపరమైన విభజనలు సృష్టించే కుట్ర ఉందని ఖర్గే ఆరోపించారు.

## ఇలాగైతే పార్లమెంటును మూసేయవచ్చంటూ
## బీజేపీ ఎంపీల వ్యాఖ్య.. తమకు సంబంధం లేదన్న ఆ పార్టీ చీఫ్ నడ్డా

మొదటి పేజి తరువాయి

బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్పందించారు. అవి వారి వ్యక్తిగత అభిప్రాయాలని, పార్టీకి ఏమాత్రం సంబంధం లేదని స్పష్టం చేశారు. "న్యాయ వ్యవస్థ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై నిషికాంత్ దూబే, దినేశ్ శర్మ చేసిన వ్యాఖ్యలతో పార్టీకి ఎలాంటి సంబంధం లేదు. అవి వారి వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే. వాటిని సమర్థించడం కానీ, అంగీకరించడం కానీ చేయబోం. వారి వ్యాఖ్యలను పార్టీ పూర్తిగా ఖండిస్తోంది" అని నడ్డా ఎక్స్ ద్వారా స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి వ్యాఖ్యలు చేయవద్దని పార్టీ నేతలను ఆదేశించినట్టు తెలిపారు. న్యాయ వ్యవస్థను బీజేపీ గౌరవిస్తుందని నడ్డా పునరుద్ఘాటించారు. భారత ప్రజాస్వామ్య నిర్మాణంలో అది అంతర్గత భాగమని నడ్డా చెప్పారు. భారత రాజ్యాంగాన్ని కాపాడటంలో అవి బలమైన పునాదులని వివరించారు. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే శనివారం వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టే చట్టాలు చేస్తే ఇక పార్లమెంటుతో పనేముందని, దానిని మూసుకోవడం మేలని ఎక్స్ వేదికగా వ్యాఖ్యానించారు. అంతేకాదు, దేశంలో పౌఖన్నానే రయుద్ధం సంభవిస్తే అందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ ఎంపీ దినేశ్ శర్మ మాట్లాడుతూ.. పార్లమెంటును కానీ, రాష్ట్రపతిని కానీ ఎవరూ ఆదేశించలేరని పేర్కొన్నారు. "భారత రాజ్యాంగం ప్రకారం.. లోక్‌సభను కానీ, రాజ్యసభను కానీ, అధ్యక్షుడిని కానీ ఎవరూ నిర్దేశించలేరు. ఎందుకంటే రాష్ట్రపతే సుప్రీం" అని శర్మ పేర్కొన్నారు. కాగా, ఇటీవల ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ కూడా న్యాయవ్యవస్థపై విరుచుకుపడ్డారు.

## 'ఇంటెలెక్చువల్స్ కోసం ప్రపంచం భారత్ వైపు చూస్తోంది'

మొదటి పేజి తరువాయి

నగరంలో ఖైరతాబాద్ లోని ఆనంద్ నగర్ కాలనీలో ఐసీఎస్ఐ(ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా)హైదరాబాద్ చాప్టర్ నూతన భవానికి భూమి పూజ చేసిన కిషన్‌రెడ్డి అనంతరం మాట్లాడారు. "ICSI హైదరాబాద్ చాప్టర్ నూతన భవనానికి శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావడం చాలా సంతోషంగా ఉంది. కంపెనీ సెక్రటరీలు దేశ కార్పొరేట్ రంగానికి రూపురేఖలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. దేశ విదేశీ పెట్టుబడిదారులు మనదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. అందుకే మన దేశం గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్ గా వడివడిగా ముందుకు సాగుతోంది. సత్యం వద(సత్యం పలుకు), ధర్మం చర(ధర్మం ఆచరించు) సూత్రం ఆధారంగా %×జూ×% పనిచేస్తోంది.ప్రతి కంపెనీ సెక్రటరీ ప్రతిరోజు ఈ సూత్రాన్ని ఆధారంగా పని చేస్తే దేశ వ్యాపార రంగం నిజాయితీ పారదర్శకతతో ముందుకు సాగుతుంది.ఇప్పటికే భారతదేశం ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. మరో రెండేళ్లలోనే 5 బిలియన్ మార్క్ దాటనుంది. ఈ విజయం మీలాంటి ప్రొఫెషనల్స్ హార్డ్ వర్క్, అంకితభావం, విలువలతో కూడిన వ్యాపారం వల్లే సాధ్యమైంది. ఇప్పటికే జర్మనీ, జపాన్ లాంటి దేశాలు మన టాలెంట్ ని గుర్తించి, కంపెనీ సెక్రటరీలు, లాయర్లు, అకౌంటెంట్లను వారి దేశాల్లో పనిచేసేందుకు నియమించుకుంటున్నాయి. ఇంటెలెక్చువల్స్ కోసం ప్రపంచం భారత్ వైపు చూస్తోంది. ఇంటలెక్చువల్, ప్రొఫెషనల్ స్కిల్స్ పెంచుకోవడం అంటే కేవలం వ్యక్తిగత అభివృద్ధి మాత్రమే కాదు. సమాజంతోపాటు ప్రపంచ అభివృద్ధికి దోహదపడుతుందని విషయం గుర్తుంచుకోవాలి.భారత్ ఆత్మ నిర్భరత సాధించే దిశగా 'ICSI కంపెనీ లాంటి సంస్థలు కీలక పాత్ర పోషించాలని ఆశిస్తున్నాను' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## పేద రైతుల కోసమే భూభారతి చట్టం

మొదటి పేజి తరువాయి

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తీసుకొచ్చిన భూభారతి చట్టం పేద రైతులకు మహా ప్రసాదంగా నిలుస్తుందని చెప్పారు. పొంగులేటి ధరణి చట్టంపై తీవ్ర విమర్శలు చేస్తూ, అది కొద్ది మంది వ్యక్తులు, నాలుగు గోడల మధ్య కూర్చొని తయారు చేసిన చట్టమని విమర్శించారు. ఇది పేద ప్రజలను, చిన్న రైతులను అణచివేయడానికి ఉపయోగపడిందని ఆరోపించారు. అందుకే సీఎం రేవంత్ ధరణి చట్టాన్ని రద్దు చేసి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని చెప్పారు. గతంలో ధరణి చట్టం వల్ల చిన్న పొరపాట్లకే రైతులు తమ భూముల సమస్యలు పరిష్కరించుకోవడానికి భారీగా ఖర్చులు పెట్టి, ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ల కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని పేర్కొన్నారు. ఇప్పుడు భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ అధికారులు గ్రామానికే వచ్చి రైతుల సమస్యలను గ్రామంలోనే పరిష్కరిస్తారని తెలిపారు. సాదాబైనామాలతో భూములు కొనుగోలు చేసి పాస్‌బుక్ లేకుండా వ్యవసాయం చేస్తున్న వారికి ఈ చట్టం లబ్ధిని చేకూరుస్తుందని చెప్పారు. అలాగే, 2020లో ధరణిలో నమోదైన, ఇంకా పరిష్కారం లభించని 9,26,000 దరఖాస్తుల విషయాన్ని ప్రస్తావిస్తూ, అర్హులైనవారికి తగిన పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు.భవిష్యత్తులో భూమికి ఆధార్ లాంటి "భూధార్" కార్డు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. భూభారతి చట్టాన్ని పైలట్ ప్రాజెక్టుగా నాలుగు జిల్లాల్లో అమలు చేసి, మే మొదటి వారం నుంచి గ్రామాలకు రెవెన్యూ అధికారులు వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తారని చెప్పారు. జూన్ 2 నాటికి సమస్యలు పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. అలాగే, దేశంలో ఎక్కడా లేని విధంగా తక్కువ ధరకు సన్నబియ్యం పంపిణీ, రూ.500కే గ్యాస్ వంటి పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో రూ.200 కోట్ల వ్యయంతో జిల్లాలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని కూడా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, కలెక్టర్ బీఎం సంతోష్, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ మరోసారి సీఎం కావడం చారిత్రక అవసరం



మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ పార్టీలో అత్తాపూర్ డివిజన్ నుండి శ్రీరామ్ రెడ్డి, పలు పార్టీల నేతలు చేరారు. వారందరికి కేటీఆర్ గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పదేండ్ల పాటు సంక్షేమాన్ని, అభివృద్ధిని జోడెద్దుల్లాగా కేసీఆర్ పరుగులు పెట్టించారు. మొన్నటి ఎన్నికల్లో మనం ఓడిపోవడంతో మనకు జరిగిన నష్టం తక్కువ.. కానీ మన ఓటమితో తెలంగాణ సమాజానికి ఎక్కువ నష్టం జరిగింది. ఇది అక్షర సత్యం, వాస్తవం అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఆకాశ స్థాయికి తీసుకుపోయి స్వరాష్ట్రాన్ని సాధించిన గులాబీ జెండా.. మన నాయకుడు కేసీఆర్. ఈ రికార్డును ఎవరూ చెరపలేరు. కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామని ఎవరన్న అనుకుంటే అది వారి అజ్ఞానం. రేవంత్ రెడ్డి మీద నోరుపారేసుకుని మన నోరును కరాబ్ చేసుకోవాల్సిన అవసరం లేదు. ఎవరికి తెలంగాణ మీద ప్రేమ ఉంటది.. రైతులకు, పేదలకు, విద్యార్థులకు, మహిళలకు లాభమైతది అని చర్చ పెట్టాలి అని కేటీఆర్ సూచించారు. బీజేపీ దేశంలో మతం పిచ్చి లేపడం తప్ప చేసిందేమీ లేదు. ప్రపంచ ర్యాంకుల్లో వివిధ రంగాల్లో వెనక్కి పోతున్నాం. రేవంత్ నాయకత్వంలో తెలంగాణ వెనక్కి పోయినట్టే.. మోదీ నాయకత్వంలో దేశం వెనక్కి పోతుంది. నెగిటివ్ పాలిటిక్స్ తప్ప బీజేపీ చేసిందేమీ లేదు. మనం కేంద్రానికి ఇచ్చేది రూపాయి అయితే వాపస్ 45 పైసలు వస్తుంది. ఈ దేశానికి సాదుతున్న రాష్ట్రాల్లో మన తెలంగాణ కూడా ఒకటి. మత పిచ్చి అనేది మంచిది కాదు. సమాజాన్ని విచ్ఛిన్నం చేయకూడదు. హిందువులు ప్రమాదంలో ఉన్నారట. 2014 వరకు మంచిగా ఉన్న హిందువులు ఇప్పుడు ప్రమాదంలో ఉన్నరాట. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లేని పంచాయితీ ఇప్పుడు ఎందుకు కొత్తగా పెడుతున్నారు. రాజకీయం కోసం దేశాన్ని విడగొడుతున్నారు. మంచి పనులు చేసి ఓట్లు అడగాలి. హిందు, ముస్లిం, పాకిస్తాన్, జై శ్రీరాం, మోదీ.. ఈ ఐదు పదాలు చెప్పకుండా ఓట్లు అడిగేటోళ్లు ఎవరైనా ఉన్నారా..? అని కేటీఆర్ నిలదీశారు. తెలంగాణకు సంబంధించినంత వరకు అటు కాంగ్రెస్ ఇటు బీజేపీ రెండు శత్రువులే అని కేటీఆర్ పేర్కొన్నారు.

# దశాబ్దాల కాలం నాటి విద్యుత్ సమస్యకు ఎమ్మెల్యే చొరవతో శాశ్వత పరిష్కారం





వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : వనపర్తి మున్సిపాలిటీ రాజనగరం వార్డు నెంబర్ 12 నందు ఎన్నో ఏళ్లుగా 33/11 కెవి విద్యుత్ లైను దాదాపు 30 ఇండ్ల పై అడ్డంగా ఉన్నది అట్టి విద్యుత్ లైన్ తో ఎన్నోసార్లు ప్రమాదాలు జరిగాయి. కాలనీ ప్రజలు బిక్కు బిక్కు మంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవించారు ఈదురు గాలులు విచడంతో 11 కెవి విద్యుత్తు తీగ తెగిపడటంతో అటుగా వెళుతున్న ఒక యువకుడు తృటిలో ప్రాణాలను కాపాడుకోవడం జరిగింది. అదేవిధంగా ఎస్సీ కమ్యూనిటీ హాల్ నూతన నిర్మాణంలో పనిచేస్తున్న కార్మికుడు షాక్ కు గురి కావడం జరిగింది. వేసవికాల సమయంలో కాలనీవాసుల దాహార్తి తీర్చడానికి వచ్చిన వాటర్ ట్యాంకర్ చిన్న రోడ్డు కావడం తో మలుపులో ట్యాంకర్ బోల్తా పడి పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ పై పడటంతో విద్యుత్ స్తంభం విరిగి ట్రాక్టర్ పై పడింది. ఆ సమయంలో విద్యుత్తు లేకపోవడంతో డ్రైవర్ మరియు చుట్టుపక్కల ఉన్న ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు ఇలా చెప్పుకుంటూ పోతే దశాబ్దాల తరబడి ఎన్నో రకాల విద్యుత్ సమస్యలు వార్డు కు సరఫరా అయే ప్రధాన లైన్ కావడంతో రెగ్యులర్ గా జంపర్ పోయి తీగలు గాలిలో వేలాడుతూ ఉండేవి ప్రమాదకరమైన 33/11 కేవీ విద్యుత్ లైన్ ఇండ్లపై అడ్డంగా ఉండడంతో కాలనీ ప్రజలు నిత్యం ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవించే వాళ్ళము విద్యుత్ తీగలు కిందకు వాలి ఉండేవి మిద్దెపై ఎక్కడానికి నిత్యం భయపడే వాళ్ళము కొన్ని ఇండ్లకు కాంపౌండ్ వాల్ లోపల విద్యుత్ స్తంభాలు ఉండటం ద్వారా విద్యుత్ షాక్ వచ్చేది ఆ ఇంటి వారు వర్షం పడితే పక్క ఇళ్లలో తల దాచుకునే పరిస్థితి. ఇలాంటి సమస్యలతో నిత్యం 30 కుటుంబాల ప్రజలు నరకయాతన అనుభవించేవారు. ఇలాంటి సమస్యను గతంలో ఉన్న మాజీ శాసనసభ్యులకు మంత్రులకు ఎంపీలకు విద్యుత్ అధికారులకు ఇతర ప్రజాప్రతినిధులకు ఈ యొక్క సమస్యను విన్నవించిన ఎవరు కూడా పెడచెవిన పెట్టలేదు వనపర్తి మున్సిపాలిటీలో రాజనగరం విలీనం అయినప్పటికీని కనీసం మున్సిపల్ బడ్జెట్ ద్వారా అయినా సమస్యకు పరిష్కరించాల్సి ఉండే కానీ రాజనగరం ప్రజలపై చిన్న చూపుతో విలీన గ్రామమైన రాజనగరం 12వ వార్డులో ఉన్న అతిపెద్ద సమస్యకు పరిష్కారం చూపలేకపోయారు ఎన్నికల సమయంలో రాజనగరం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుత ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి విద్యుత్ లైన్ మార్పుతో శాశ్వత పరిష్కారం చూపించి కాలనీ ప్రజలకు దేవుడయ్యారు. సమస్య పరిష్కారం తో వార్డు ప్రజలు కాలనీవాసులు యువకులు గ్రామ పెద్దలు ఇతర పార్టీల నాయకులు మహిళలు ప్రతి ఒక్కరూ విద్యుత్ లైన్ మార్పు పట్ల ఎమ్మెల్యే గారు చూపిన ప్రత్యేక చొరవ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా కాలనీలోని 10 ఫీట్ల రోడ్డు నందు విద్యుత్తు స్తంభాల ఏర్పాటు విషయమై కాలనీ ప్రజలు చేసిన విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి స్పందిస్తూ వార్డు నందు ఉన్న ప్రధాన దారి 25 ఫీట్ల రోడ్డు మీదుగా విద్యుత్ లైను తీసుకువెళ్లాలి అని చేసిన కాలనీవాసుల విజ్ఞప్తిని ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందిస్తూ ఎలక్ట్రిసిటీ డివిజనల్ ఇంజనీర్ కు లిఖిత పూర్వకంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయమై విద్యుత్ శాఖ అధికారులు సానుకూలంగా స్పందిస్తూ ప్రజలకు భవిష్యత్తు లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు లక్ష్యంగా పనిచేస్తామని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ పనులను త్వరగా పూర్తి చేయాలనీ అందుకు కృతజ్ఞతగా ఎమ్మెల్యే కు అభినందన సభ ఏర్పాటు చేసి కాలనీకి మేఘా రెడ్డి పేరు నామకరణం చేస్తామని కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో రాజానగరం రాజేష్, గుద్దేటి బాలస్వామి, మద్దెల కర్ణాకర్, మళ్ళిపెద్ది నాగరాజు, మంద యాదగిరి, ఆంజనేయులు మంద వెంకటమ్మ, గుద్దేటి ఆశన్న, శ్రీనివాసులు, మంద ఈదన్న కాలనీ వాసులు వార్డు ప్రజలు మల్లి పెద్ది హేమావర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## హోప్స్ నుండి అమ్మ దీవెన దాకా మానవతకు మేలుకోసం కలిసిన కలాలు



పొదిలి, ( జనం రిపోర్టర్ ) : ఫౌండేషన్ల మధ్య సహకారానికి సజీవ ఉదాహరణమానవతా విలువలు ఒక్కరితో ఆగక, సమాజమంతటా వ్యాపించాలంటే ఒకరికొకరు తోడుగా నిలవాల్సిన అవసరం ఎంతయినా ఉంది. ఈ దిశగా హోప్స్ ఫౌండేషన్ తీసుకున్న అడుగు ఒక మార్గదర్శకంగా నిలిచింది. తాము చేసే సేవలతో పాటు, ఇతర ఫౌండేషన్లు కూడా ఎదగాలనే దృఢ సంకల్పంతో తమ ఫండింగ్‌లో భాగంగా ఇతర సమితులకూ సహాయం అందిస్తూ ముందుకు సాగుతోంది.అమ్మ దీవెన ఫౌండేషన్ మాట ఇచ్చి నిలబడ్డ ఉదయంఈ ఆదర్శవంతమైన సహకార క్రమంలో హోప్స్ ఫౌండేషన్ పరిచయమైనది అమ్మ దీవెన ఫౌండేషన్తో. సేవలో దృఢ సంకల్పంతో ఉన్న ఈ ఫౌండేషన్, “ప్రతిరోజూ భోజనం అందిస్తాం” అన్న మాట ఇచ్చింది.అది మాట మాత్రమే కాదు నేడు జరిగిందేదీ హృదయాలను తాకే ఘట్టం.ఈరోజు %-% ఒకటవ రోజు, సహాయానికి శ్రీకారంహోప్స్ ఫౌండేషన్ సాయంతో, అమ్మ దీవెన ఫౌండేషన్ తరపున ఎన్నో దివ్యాంగులకు, నిరుపేదలకు భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ప్రేమతో అందించిన ఆహారాన్ని అందుకున్న వారు ఆనందంతో, కృతజ్ఞతలతో స్పందించారు. ఇది కేవలం అన్నదానం మాత్రమే కాదు ఒక అండగా నిలిచే హృదయపు వెలుగు.సహకారం ద్వారా సామూహిక మేలుకోసంఒక్కో వ్యక్తి చేసిన ప్రయత్నం ఒక చిన్న దీపం లాంటిది. కానీ అటువంటి ఎన్నో దీపాలు కలిసినపుడే సమాజంలో వెలుగు విరజిమ్ముతుంది.హోప్స్ ఫౌండేషన్ చూపిన మార్గం మరెన్నో ఫౌండేషన్‌లకు ఉత్సాహాన్నిస్తుంది, ఉదాత్తతనిస్తుంది.

## ‘ఒక తండ్రికి నివాళిగా అన్నదానంతో మానవతా సేవ”



పొదిలి ( జనం రిపోర్టర్ ) : బాపట్ల జిల్లా, రేపల్లె: హోప్ ఫౌండేషన్ గౌరవ సభ్యులు శ్రీ గాదె విజయ్ కుమార్ గారు ఈ రోజు వారి నాన్నగారు కీర్తిశేషులు స్వర్గీయ శ్రీ గాదె శౌరయ్య గారి 14వ వర్ధంతి సందర్భంగా, వారి కుటుంబ సభ్యులతో కలిసి ఒక మహత్తరమైన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. “అన్ని దానాలకన్నా అన్నదానం శ్రేష్ఠం” అన్న భావనతో, ఆయన దివంగత తండ్రికి నివాళిగా నలుగురికి ఉపశమనాన్ని కలిగించే అన్నదానాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమాన్ని హోప్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ మరియు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించాయి. అన్నదానాన్ని పొదిలి పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్న నిరుపేదలు, భిక్షాటన జీవులు, అవసరమైన వారికి పంపిణీ చేయడం జరిగింది. ఇది కేవలం భోజనం మాత్రమే కాకుండా, ఒక మనసుని తాకే సేవగా నిలిచింది.ఈ కార్యక్రమంలో దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఫౌండర్ శ్రీ నరసింహారావు గారు, శ్రీమతి రాధ గారు పాల్గొన్నారు. వారిద్దరూ సమర్థవంతంగా ప్రతి ఒక్కరికీ ఆహారం అందజేసేందుకు కృషి చేశారు.ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, మరిన్ని సేవా కార్యక్రమాలకు ఇది ప్రేరణగా నిలవాలని ఆశిద్దాం.

## జడ్డంగిలో ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



రాజవొమ్మంగి, ఏప్రిల్ 20 జనం రిపోర్టర్:అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని జడ్డంగి గ్రామంలో మూడు రోడ్ల జంక్షన్ వద్ద ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావ్ అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ స్థానిక నేతలు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కటింగ్ నిర్వహించి స్వీట్స్ చాక్లెట్స్ పంచారు అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రోగులకు రొట్టెలు,పండ్లు అందజేశారు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గణజాల తాతారావ్ మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ ఉత్తమ నాయకత్వం,పాలనలో సమకాలీన దేశనాయకులందరికీ ఆదర్శం,క్రమశిక్షణ,కఠోర శ్రమ,ముందు చూపు, మార్గానిర్దేశం,మానవత్వం,మంచితనం,నిజాయితీకి నిలువెత్తు రూపం,అభివృద్ధికి ట్రేడ్ మార్క్ అని, అస్తవ్యస్తంగా తయారైన మన రాష్ట్రాన్ని అధికారం వచ్చి పదినెలల్లో గాడిన పెట్టిన విజనరీ నాయకుడని కొనియాడారు.అహర్నిశలు శ్రమించి మనందరి కోసం పని చేస్తున్న మన చంద్రన్నకు ఆదేవుడు మరిన్ని శక్తీయుక్తులు,ఆయురారోగ్యాలు ఇవ్వాలని ప్రార్థించారు బావితరాలకోసం ఎన్నో బాటలు వేస్తూ పరిశ్రమలకు పెద్దపీట వెయ్యడం,చదివే చదువులు భవిష్యత్ జీవితానికి ఉపయోగపడేలా చెయ్యడం ఒక్క చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వాసంశెట్టి గంగాధర్,తెలుగుయువత మండల అధ్యక్షులు బారంగి అనుదీప్,చెక్కా పండుబాబు,గణజాల మల్లిఖార్జున,సింగిరెడ్డి శంకర్,పురంశెట్టి సూర్యనారాయణ మూర్తి,రాటా సోమరాజు,వేమగిరి వెంకటేష్,బారంగి రాజేష్,మొల్లా అభిషేక్,కోమర్తి శ్రీనివాస్,కంఠపురెడ్డి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మా అందరికీ దైవ సమానులు : ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,ఏప్రిల్ 20 ( జనం రిపోర్టర్ ) : : నందిగామ పట్టణం గాంధీ సెంటర్ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మండల కృష్ణకుమారి మరియు కూటమినేతలతో కలిసి పుట్టినరోజు కేక్ కట్ చేసి అనంతరం నందిగామ గవర్నమెంట్ డివిఆర్ ఏరియా హాస్పిటల్ నందు రోగులకు



పండ్లను పంపిణీ చేసి నందిగామ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మణిపాల్ హాస్పిటల్స్ విజయవాడ వారి సహకారంతో ఫార్మర్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. నారా చంద్రబాబునాయుడు జన్మదినం రాష్ట్రానికి ఒక వరం, 2019 తర్వాత రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు ముందస్తు ఆలోచనలు, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు భరోసాను గుర్తించి 2024లో ఎన్డీఏ కూటమికి అఖండ విజయం అందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితినీ కుదేలు చేసి గత పాలకులు చేసిన విధ్వంసకర పాలనకు స్వస్తి చెబుతూ విజన్ 2047 దృష్టిలో పెట్టుకొని ఎముకలు కొరికే చలిలో సైతం రాష్ట్రం కొరకు విదేశీ పెట్టుబడులను తీసుకురావడానికి వయస్సు అంకెకు మాత్రమే పరిమితమని విదేశాలలో రాత్రనకా పగలనకా శ్రమించిన శ్రమజీవి నారా చంద్రబాబునాయుడు అని తెలియజేశారు. రాష్ట్రంలో గోదావరి కృష్ణ నదుల అనుసంధానం చేసి దేశానికి మార్గ నిర్దేశం చేసిన మేధావి... చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొంది, ఆర్థిక పరిస్థితులు మెరుగుపడ్డాయని గుర్తు చేస్తూ నారా చంద్రబాబునాయుడు కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : ప్రగతి వారధి.. సంక్షేమ సారధి..తెలుగు ప్రజల పాలిట పెన్నిధి..ప్రజాసేవలో 75 ఏళ్ల యువకుడు.. దార్శనిక నాయకుడు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, అమరావతి సృష్టికర్త తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా.చంద్రబాబు నాయుడుపుట్టినరోజు సందర్భంగా పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు మరియు బాలికల సంక్షేమ హాస్టల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను బీసీ సంక్షేప్ హాస్టల్లో కేక్ కట్టింగ్ చేసి బాలికలకు, ప్రజలకు స్వీట్లు పంచినారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్నేషనల్ షార్ట్ ఫిలిం అవార్డ్స్ లో సత్తా చాటిన నందిగామ యువకుడు తమ్మవరకు వెంకట రమణ.




ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ( జనం రిపోర్టర్ ) : ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ తెలంగాణ రాష్ట్రం, హైదరాబాదు లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించినటువంటి ఇంటర్నేషనల్ అవార్డు షార్ట్ ఫిలిమ్స్ అంశంలో రెండు విభాగాల్లో వెంకటరమణ 1. బెస్ట్ డైరెక్టర్ అవార్డు మరియు 2. బెస్ట్ షార్ట్ ఫిలిం అవార్డును పొందినాడు. నందిగామ టౌన్ నుంచి వెళ్లి ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాల యందు ఉండినటువంటి యువ డైరెక్టర్ల తో పోటీపడి ఈ అవార్డులో పొందటం ఎంతో గొప్పదైన అంశమని స్థానిక నందిగామ టౌన్ ఎస్ఐ అభిమన్యు , వెంకటరమణ ను ప్రశంసించి చిరు సత్కారం చేసియున్నారు. మున్ముందు ఇంకా మంచి ఫిల్మ్ డైరెక్టర్ గా మారాలని తద్వారా నందిగామ టౌన్ కి, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఎస్ఐ అభిమన్యు ప్రశంసించారు.

## ఐఐటీ ఫౌండేషన్ జేఈఈ, నీట్ మెయిన్స్ ర్యాంకులు అక్షర కాలేజ్ సొంతం



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ఏప్రిల్ 20 ( జనం రిపోర్టర్ ) : :ఇంటర్ ఫలితాల్లో గాని ఐఐటి మరియు జేఈఈ మెయిన్స్ ఫలితాలలో తాము ప్రకటించిన ఫలితాలు తమకు మరింత ప్రోత్సాహాన్నిచాయని అక్షర కళాశాల కరస్పాండెంట్, ఛైర్మన్ గడుపూడి శ్రీరామ్ అన్నారు. శ్రీ అక్షర ప్రైమ్ ఏసీలో వెస్ట్ కృష్ణాలో మరియు పట్టణంలో నెంబర్ వన్ గా నిలిచి స్థిరమైన ఫలితాలను మెరుగైన విద్యా ప్రమాణాలను తాము అందిస్తున్నామని అన్నారు.జేఈఈ మెయిన్స్ -2025 లో జాతీయ స్థాయిలో 14,75,103 విద్యార్థులతో పోటీపడి అత్యుత్తమ ర్యాంకులు కైవసం చేసుకున్న మా విద్యార్థి యం. కీర్తి పశ్చిమ కృష్ణా లో నెంబర్ వన్ స్థానంలో 117 ర్యాంక్ , టౌన్ సెకండ్ బి.సాత్విక్ 1236 , టౌన్ థర్డ్ బి. రవీంద్ర 1405 ర్యాంక్ లు సాధించామన్నారు.

## బసంత్ నగర్ లో మక్కాన్ సింగ్ సేవ సమితి



,బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రాజన్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్...

రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 20.ఆదివారం రామగుండం నియోజకవర్గంలోని పాలకుర్తి మండలం బసంత్ నగర్ మక్కాన్ సింగ్ సేవ సమితి, బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రాజన్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌ను రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి, మక్కాన్ సింగ్ సేవ సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ టాస్ వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, “క్రీడలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని, శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాదు, సమాజానికి కొత్త నాయకులను తయారుచేసే పునాదులు వేస్తాయి, మక్కాన్ సింగ్ సేవ సమితి ఎప్పుడూ యువత అభివృద్ధి కోసం ముందుండి పనిచేస్తుంది” అని పేర్కొన్నారు.క్రీడాకారులకు ఉత్తమమైన వేదికను అందించడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని ప్రజాసేవా కార్యక్రమాలను చేపట్టాలని మక్కాన్ సింగ్ సేవ సమితి సంకల్పించిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బసంత్ నగర్ పోలీస్ అధికారులతో పాటు, మక్కాన్ సింగ్ సేవ సమితి సభ్యులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరితంగా సాగింది.

## తిలక్ నగర్ డౌన్ లో 25 లక్షలతో సింగరేణి ప్రజా పార్క్ ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా విచ్చేసి రెబెన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాగూర్......






రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 20. తిలక్ నగర్ డౌన్ లో 25 లక్షలతో సింగరేణి ప్రజా పార్క్ ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా విచ్చేసి రెబెన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాగూర్ సింగరేణి ప్రజా పార్క్ లో 35,36,37,45 డివిజన్ సంబందించిన రిటైర్డ్ కార్మికులకు మహిళల కోసం, పేద ప్రజల కోసం 15 నుండి 20 లక్షలతో జిమ్ ఏర్పాటు చేస్తాం అని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక 36వ. డివిజన్ స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ ,సింగరేణి ఆర్జీవన్ డి జి ఎం ఫారెస్ట్ ట్రీ, బి కర్ణ, ఆర్ జీవన్ ఎస్ ఇ సివిల్ కె.డి.ఎన్ వరప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు తాజా మాజీ కార్పొరేటర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ఆదివారం తిలక్ నగర్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆర్జి-1 ఏరియాలో కొత్తగా నిర్మించిన సింగరేణి ప్రజా పార్క్ ను శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ రామగుండం మహోపాధ్యక్షతన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల, ప్రజల సంక్షేమం కోసం సింగరేణి కాలరీస్ కంపెనీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రశంసనీయం అని అభిప్రాయపడ్డారు. ఈ పార్క్ తో తిలక్ నగర్ పరిసర ప్రాంత ప్రజలకు వినోదాన్ని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యమన్నారు. తిలక్ నగర్ కాలనీవాసుల కోరిక మేరకు సింగరేణి రామగుండం ఏరియా వన్ ఆధ్వర్యంలో సుమారు 25 లక్షల తో సింగరేణి ద్వారా సింగరేణి ప్రజా పార్కును మూడు నెలల్లో తక్కువ కాలంలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. దీన్ని ద్వారా కాలనీలలో ఒక మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా రామగుండం ఇండస్ట్రియల్ ఏరియా కాబట్టి గోదావరిఖని సింగరేణి నగరాన్ని మహానగరంగా తీర్చిదిద్దే ఉద్దేశంతో సింగరేణి నగర అభివృద్ధి దేంగా సింగరేణి, రామగుండం కార్పొరేషన్ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టామని అన్నారు. సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో సింగరేణి సిఎస్ఆర్ నిధులుంచే అనేక అభివృద్ధి పనులను చేపట్టమన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడక మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహ జ్యోతి పథకం ద్వారా నిరుపేద ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రజా ప్రభుత్వం తొలి ఏడాదిలో 50 వేలకు పైగా ప్రభుత్వం ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా పేదలకు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సహాయం, తెలంగాణ రైతన్న కి రక్షణ కవచంగా భూభారతి పథకం పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం, అణగారిన వర్గాల అభివృద్ధికి కోసం ఎస్సీ వర్గీకరణకు బడుగు బలహీన వర్గాల భావితరాల భవిష్యత్తు కోసం బీసీలకు 42’/' శాంతం రిజర్వేషన్, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కోసం రాజు ఇవా వికాసం పథకం ద్వారా ఐదు లక్షల వరకు ఆర్థిక సాయం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారు అన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

నిజాంపట్నం ( జనం రిపోర్టర్ ) : రాష్ట్ర ముఖ్యమంత్రి 75 వ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం నిజాంపట్నం లో జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో ఆయన నివాసంలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు టిడిపి. జనసేన. నాయకులు కార్యకర్తలు మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అందిపుచ్చుకున్నరని పీజీలో ఉండగానే రాజకీయ అరంగ్రేటం చేశ దన్నారు. చంద్రబాబు నాయుడు ఆ పేరు ఒక బ్రాండ్ అయనది అసద్ధారణ ప్రస్థానం ఆలుపెరగని ప్రయాణం అని కొనియాడారు. నరా వారి పాలెం నుండి నలుగురు సార్లు ముఖ్యమంత్రి అయ్యారని ఆయన సాధించిన విజయాలు అనితర సాధ్యం అన్నారు. అభివృద్ధిపైనే ఆయన రాజకీయం ఆయన స్ఫూర్తితో మంత్రి అనగాని సత్యప్రసాద్ చంద్రబాబు సుపృతంలో ముందుకెళ్ళు నియో%ౌ

## అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే కఠిన చర్యలు . తహసిల్దార్




పొన్నూరు ఏప్రిల్ 20.జనం రిపోర్టర్:పొన్నూరు మండల పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తే వాహనాలు సీజ్ చేయటంతో పాటు సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని పొన్నూరు తహసిల్దార్ మహమ్మద్ జియాబుల్ హక్ హెచ్చరించారు. ఆదివారం పెద్దపాలెం గ్రామంలో అక్రమంగా మట్టి తరలిస్తున్నా సమాచారంతో వీఆర్వో ను పంపి చర్యలు చేపట్టామన్నారు. మైనింగ్ శాఖతోపాటు సంబంధిత అనుమతులు పొంది మండలంలో ఎక్కడైనా మట్టిని తరలించుకోవచ్చని ఆయన సూచించారు .ఎటువంటి పత్రాలు అనుమతి లేకుండా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సింగరేణి ఏరియా హాస్పటల్‌లో ఆధునిక క్యాథ్ ల్యాబ్ పనులకు సందర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆర్ జి 1 జీఎం లలిత్ కుమార్......



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 20. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ నడుపుతున్న సింగరేణి ఏరియా హాస్పటల్‌లో హృద్రోగ నిర్ధారణ, చికిత్సల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆధునిక క్యాథెటరిజేషన్ ల్యాబ్ ను స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పనులను



సందర్చించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, “ఇప్పటి వరకూ హార్ట్ సంబంధిత అత్యవసర పరీక్షలు, శస్త్రచికిత్సల కోసం రోగులు ఇతర పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఇక్కడే అందుబాటులోకి వచ్చిన ఈ క్యాథ్ ల్యాబ్‌తో గ్రామీణ ప్రజలకు పెద్ద ఎత్తున ఉపయోగం కలుగుతుంది,” అని అన్నారు. హృదయ సంబంధిత సమస్యలకు త్వరితగతిన నిర్ధారణ, చికిత్సలు అందించగలిగే విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఈ ల్యాబ్ ఏర్పాటు చేయడం, సింగరేణి హాస్పటల్ వైద్య సేవలలో మైలురాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. క్యాథ్ ల్యాబ్ ప్రారంభంతో ఆసుపత్రి సేవల స్థాయి మరింత మెరుగవుతుందని, అత్యవసర హార్ట్ చికిత్సలు, యాంజియోగ్రఫీ, యాంజియోప్లాస్టీ వంటి నిపుణుల పర్యవేక్షణలో జరగనున్నట్లు హాస్పటల్ సూపరింటెండెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాజా మాజీ కార్పొరేటర్ పెద్దల్లి ప్రకాష్ తేజశ్వేని, తాజా మాజీ కార్పొరేటర్లు, సింగరేణి ఉన్నతాధికారులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దివంగత నేత నేత శ్రీపాద రావు పేరు మీద మున్సిపల్ కార్మికులకు వాటర్ బాటిల్స్ పంపిణీ....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 20. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దివంగత నేత నేత శ్రీపాద రావు పేరు మీద మున్సిపల్ కార్మికులకు వాటర్ బాటిల్స్ ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ. పట్టణ అభివృద్ధికి పునాది వేసే మున్సిపల్ కార్మికుల సంక్షేమం దృష్ట్యా, స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో దివంగత నేత నాయకుడు శ్రీపాద రావు స్మరణార్థంగా మున్సిపల్ కార్మికులకు మంచి నీటి బాటిళ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని లక్ష్మణ్ ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే చేతుల మీదుగా విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “పట్టణ శుభ్రతకు కృషి చేస్తున్న మున్సిపల్ కార్మికులు రోజువారీగా ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులకు అనుగుణంగా మంచి నీటి అందుబాటులో ఉండటం అత్యంత అవసరం, ఈ బాటిల్స్ వారి ఆరోగ్యాన్ని కాపాడటానికి, వేసవి తీవ్రత తగ్గించేందుకు సహాయపడతాయని



ఆశిస్తున్నాం,” అని పేర్కొన్నారు. అలానే, కార్యక్రమానికి హాజరైన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు శ్రీపాద రావు సేవలను గుర్తు చేసుకుంటూ, ఈ రకమైన సేవా కార్యక్రమాలు తరచూ నిర్వహించాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కార్మికులు కూడా తమపై చూపిన గౌరవానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ చిన్న సహాయాన్ని ఎంతో పెద్ద గౌరవంగా భావించారు. పరిశుద్ధతకు ముందు వరుసలో నిలిచే కార్మికుల సంక్షేమం కోసం చేయబడుతున్న ఈ చర్య మరింత మరొక దశగా నిలిచిందని, పౌరులందరి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాజా మాజీ కార్పొరేటర్లు కార్మికులు తదితరులు ఉన్నారు.

## తెలుగు తమ్ముళ్ల ఆధర్యంలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 20. గోదావరిఖనిలోని టిడిపి కార్యాలయం లో తెలుగుదేశం నాయకులు చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు సందర్భంగా మాజీ కార్పొరేషన్ అధ్యక్షుడు కోటగిరి పాపయ్య కేక్ కట్ చేయడం జరిగినది. అలాగే గోదావరిఖని బస్టాండ్ డిపో పరిధిలోని. వెంకటేశ్వర్ల టెంపుల్ లో చంద్రబాబు నాయుడు పేరు మీద ప్రత్యక్ష పూజలు, అర్చన చేయించడం జరిగినది ఆని తెలిపారు. అలాగే పాపయ్య మాట్లాడుతూ, 75 జన్మదిన సంవత్సరాలు అడుగుపెడుతున్న గాని ఇప్పటికీ యువ నాయకుడిగా అదే జోరు, అదే ఉత్సాహం చంద్రబాబు నాయుడు పరిపాలనని అభివృద్ధికి నిదర్శనం మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని వారు కోరడం జరిగినది ఆని అన్నారు. మాజీ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి సంఘపు రాజుగారు మాట్లాడుతూ . చంద్రబాబు నాయుడు అంటేనే బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని ఇప్పటికీ పార్టీని పరుగులు పెట్టించడంలో నిదర్శనమని, అలాగే తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం తీసుకు రావడంలో చంద్రబాబు నాయుడు బలమైన నాయకత్వాన్ని ఇవ్వాలని కోరుతూ. జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది అన్నారు. ఈ కార్యక్రమంలోని టీఎన్ఎస్ఎఫ్ పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు ఎండి వాజిద్, గుండబోయిన ఓదేలు, చిటికెల రాజలింగం, నారి. అజయ్, రమేష్ దళితులు పాల్గొన్నారు.



## లక్ష్మి పురం, ఎల్కల పల్లి గేట్, 14వ. డివిజన్ ప్రాంతంలో శ్రీ కృష్ణ జై రామ యాదవ సంఘం కులస్తుల నూతన కమిటీ ఎలక్షన్స్ లో అధ్యక్షులు గా ఏకగ్రీవంగా కేశవేనా శ్రీనివాస్ యాదవ్ ఎన్నిక....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ లక్ష్మి పురం, ఎల్కల పల్లి గేట్, 14వ. డివిజన్ ప్రాంతంలో ఆదివారం శ్రీ కృష్ణ జై రామ యాదవ సంఘ%శీ% కులస్తుల నూతన కమిటీ ఎలక్షన్స్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా యాదవ సంగం అధ్యక్షులు గా ఏకగ్రీవంగా కేశవేనా శ్రీనివాస్ యాదవ్ ను ఎన్నుకోవడం జరిగింది, అదేవిదంగా యాదవ సంగం పూర్తి కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా యాదవ కులస్తులు వీరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సన్మానం చేయడం, అదేవిదంగా పూర్తి కమిటీ ఎన్నుకున్న సభ్యుల వివరాలు...యాదవ పెద్ద గొల్ల మెండే ఐలయ్య ,అధ్యక్షులు కేశవేణి శ్రీనివాస్, పెద్ద కుర్మా కోరే కొమురయ్య, నూతన యాదవ సంఘం కమిటీ గౌరవ అధ్యక్షులు మెండే పోచలు, ఉపాధ్యక్షులు దబ్బేట సంతోష్, వేల్పుల అజయ్ క్యాషియర్,కేశవేణి వెంకటేష్, కొండఆంజనేయులు సెక్రటరీ, మోతుకు సంజీవ్ జాయింట్ సెక్రటరీ, కేశవేణి రాకేష్ ముఖ్య సలహా దారులు, వేల్పుల రాజయ్య, దబ్బేట మల్లేష్, సందనవేణి శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు, అట్లా ధర్మయ్య, రేషవేణి సంతోష్,దాడి రాకేష్, కోరే అజయ్ కేశవేణి అజయ్, నంది శ్రీనివాస్, దాడి శ్రీనివాస్ నరిగే సదానందం, కొండా బాలరాజు, సందనవేణి అశోక్, దబ్బేట నరేష్, నంది రమేష్, మొగిలి, లక్సమన్ లు నియమించడం జరిగింది. నూతన కమిటీ ఎన్నికకు సహకరించిన యాదవ సంఘం కులస్తుల సభ్యుల అందరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## అప్రమత్తతే ప్రమాదాల నివారణ. ఆర్టీవో మధుసూదన రావు







పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు జిల్లా పొన్నూరు అగ్నిమాపక కేంద్రంలో ఆదివారం అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెనాలి మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధుసూదనరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అగ్నిమాపక నియంత్రణ పరికరాలను ప్రదర్శించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెనాలి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ హఠాత్తుగా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు అధైర్య పడకుండా అప్రమత్తంగా ఉండి నివారణ మార్గాలను అన్వేషించి ఆస్తి, ప్రాణ రక్షణ కు సహాయపడాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పొన్నూరు ప్రాంతంలో అగ్నిమాపక వారోత్సవాలు విస్తృత ప్రచారం చేసిన కేంద్రం అధికారి ప్రసాదరావు, సిబ్బంది ని ఆయన ఆయన అభినందించారు. అగ్నిమాపక శాఖ అధికారి కే ప్రసాదరావు మాట్లాడుతూ పట్టణం లో నీ అన్ని ప్రాంతాలలో అగ్నిమాపక వారోత్సవాలు ప్రచారం నిర్వహించామని అందుకు ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ శ్రీనివాసరావు, చింత శ్రీనివాసరావు, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొని అగ్నిమాపక వారోత్సవాల ప్రాధాన్యతను నివారణ చర్యలపై వివరించారు.

## కార్మిక వర్గాన్ని బానిసత్వానికి గురి చేసే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్ బిజెపి సర్కారు తెచ్చే లేబర్ కోడ్ల రద్దుకై పోరాటాలని తీవ్రతరం చేద్దాం....!

### 139వ “మే డే” ను జయప్రదం చేయండి....

రామగుండం ( జనం రిపోర్టర్ ) :రామగుండం:ఏప్రిల్ 20. అంతర్గాం మండల కేంద్రం లోనీ అంబేద్కర్ సెంటర్ లో భారత కార్మిక సంఘాల సమస్య ఐ ఎఫ్టీయు ఆధ్వర్యంలో 139వ. మేడే వాల్పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ ... బిజెపి ఆర్ఎస్ఎస్ సర్కార్ కార్మిక వర్గం తో పాటు వివిధ రంగాలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, పైగా తమ న్యాయమైన సమస్యల పై పోరాడే ప్రజల్ని, కార్మికుల్ని, రైతుల ను అణిచివేతకు గురిచేస్తుందని, ప్రశ్నించే గొంతుల పై హిందుత్వ మతోన్మాద సర్ సర్కార్ ఫాసిస్టు చర్యలు కొనసాగిస్తుందన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 49 లేబర్ చట్టాలను నాలుగు కోడలుగా కుదించి, కార్మికులను బడ పెట్టుబడిదారులకు తాకట్టు పెట్టే కొత్రలకు ఒడిగట్టిందన్నారు. ఈ 139వ. మే డే సందర్భంగా ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా లేబర్ కోడ్లు రద్దుచేసి, గత కార్మిక చట్టాన్ని కొనసాగించాలని, ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు, స్కీం వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని, నియంత్రణ చేయాల్సింది గ్లోబల్ పెట్టుబడి ని తప్ప గ్లోబల్ శ్రమశక్తిని కాదని తదితర డిమాండ్స్ కోసం 139 మే డే ప్రత్యేకంగా ఐఎఫ్టీయు జాతీయ కమిటీ పిలుపునిచ్చిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాన్ని ఆపాలని, కనీస వేతనము నెలకు 26000 ఇవ్వాలని, అసంఘటిత రంగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ తదితర చట్టబద్ధహక్కులు అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఐఎఫ్టీయు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, జిల్లా నాయకులు ఎడ్ల రవికుమార్, కొల్లూరి మల్లేష్, బొంతు ఆనంద్, సమ్మెట తిరుపతి, రమేష్, సారయ్య, నల్ల తీగల రమేష్, ఆలకుంట మల్లేష్, దండు కుమార్, ఆలకుంట దేవయ్య, నసీరుద్దీన్, యు సారయ్య. తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆధ్యుడు సీఎం చంద్రబాబు



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 20. అంతర్గాం మండల కేంద్రం లోనీ అంబేద్కర్ సెంటర్ లో భారత కార్మిక సంఘాల సమస్య ఐ ఎఫ్టీయు ఆధ్వర్యంలో 139వ. మేడే వాల్పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ ... బిజెపి ఆర్ఎస్ఎస్ సర్కార్ కార్మిక వర్గం తో పాటు వివిధ రంగాలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, పైగా తమ న్యాయమైన సమస్యల పై పోరాడే ప్రజల్ని, కార్మికుల్ని, రైతుల ను అణిచివేతకు గురిచేస్తుందని, ప్రశ్నించే గొంతుల పై హిందుత్వ మతోన్మాద సర్ సర్కార్ ఫాసిస్టు చర్యలు కొనసాగిస్తుందన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 49 లేబర్ చట్టాలను నాలుగు కోడలుగా కుదించి, కార్మికులను బడ పెట్టుబడిదారులకు తాకట్టు పెట్టే కొత్రలకు ఒడిగట్టిందన్నారు.

139వ. మే డే సందర్భంగా ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా లేబర్ కోడ్లు రద్దుచేసి, గత కార్మిక చట్టాన్ని కొనసాగించాలని, ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు, స్కీం వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని, నియంత్రణ చేయాల్సింది గ్లోబల్ పెట్టుబడి ని తప్ప గ్లోబల్ శ్రమశక్తిని కాదని తదితర డిమాండ్స్ కోసం 139 మే డే ప్రత్యేకంగా ఐఎఫ్టీయు జాతీయ కమిటీ పిలుపునిచ్చిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాన్ని ఆపాలని, కనీస వేతనము నెలకు 26000 ఇవ్వాలని, అసంఘటిత రంగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ తదితర చట్టబద్ధహక్కులు అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఐఎఫ్టీయు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, జిల్లా నాయకులు ఎడ్ల రవికుమార్, కొల్లూరి మల్లేష్, బొంతు ఆనంద్, సమ్మెట తిరుపతి, రమేష్, సారయ్య, నల్ల తీగల రమేష్, ఆలకుంట మల్లేష్, దండు కుమార్, ఆలకుంట దేవయ్య, నసీరుద్దీన్, యు సారయ్య. తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మగుడి కి లక్ష రూపాయల విరాళం



ఆత్మకూరు /వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఆత్మకూరు మున్సిపాలిటీలో పెద్దమ్మ తల్లి గుడి పునర్నిర్మాణంలో భాగంగా జయలక్ష్మి ట్రేడర్స్ అధినేత తిరుపతి రెడ్డి తన వంతుగా ఆదివారం నిర్వాహకులకు లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. పెద్దమ్మ తల్లి గుడి కమిటి అధ్యక్షులు మొగిలి శ్రీధర్ గౌడ్ కు లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటి అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ తో పాటు సభ్యులు మొగిలి గంగాధర్ గౌడ్, మనివర్ధన్ రెడ్డి, ఎస్టీ డీ శ్రీనివాసులు,శివానంద్, రవికుమార్ యాదవ్, గోపాల్ యాదవ్, యాదగిరి శెట్టి ,అక్షర స్కూల్ అధినేత నాగేష్, రమాకాంత్, వడ్ల శ్రీను, రవీంద్ర, వెంకట్ రాములు ,నరేందర్ ,నరసింహా, కోట్ల వెంకటేష్, మేస్త్రి బాలస్వామి,బాలకృష్ణ, ఆనంద్, మాల రఘు, పలువురు కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఎం కార్యకర్త మృతికి సంతాపం తెలిపిన నాయకులు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిది ( జనం రిపోర్టర్ ) : బోరు మోటర్ రిపేరు చేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన అమరశింతకు చెందిన గుడిసె శ్రీను సిపిఎం కార్యకర్త అకాల మృతికి ఆదివారం అమరచింతలో సిపిఎం నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. గుడిసె శీను మండలంలోని సింగంపేట బోరుబావి వద్ద మోటార్ ను రిపేరు చేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందాడు. దీంతో ఆయన కుటుంబ సభ్యులకు సిపిఎం నాయకులు గోపి రమేష్ వెంకటేష్ ప్రగాఢ సానుభూతి నిలిపి మృతుడికి శ్రద్ధాంజలి ఘటించారు. గుడిసె రాజు సిపిఎం పార్టీలో కీలకంగా పని చేస్తూ మృతి చెందడం బాధాకరమని నాయకులు అన్నారు ఆయన మృతి చెందిన సిపిఎం పార్టీకి తీరనిలోటు అని నాయకులు అన్నారు ఆయన కుటుంబానికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా పొన్నూరులో ఏదేచ్ఛగా మట్టి తరలింపు..





పొన్నూరు ఏప్రిల్ 20.జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు మండలం పెద్దపాలెం గ్రామ శివారులో ఆదివారం ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తవ్వి ట్రాక్టర్ల ద్వారా కసుకర్రు గ్రామం తరలిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఇష్టానుసారంగా మట్టి తరలించటంతో ప్రభుత్వం ఆదాయానికి భారీగా గండిపడుతుంది. అక్రమ మట్టి తరలింపు పై పొన్నూరు తహసిల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ ను వివరణ కోరగా వెంటనే చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు









రేపల్లె ( జనం రిపోర్టర్ ) : రాష్ట్ర ముఖ్యమంత్రి 75 వ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం నిజాంపట్నం లో జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో ఆయన నివాసంలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు టిడిపి. జనసేన. నాయకులు కార్యకర్తలు మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అందిపుచ్చుకున్నరని పీజీలో ఉండగానే రాజకీయ అరంగ్రేటం చేశ దన్నారు. చంద్రబాబు నాయుడు ఆ పేరు ఒక బ్రాండ్ అయనది అసద్ధారణ ప్రస్థానం ఆలుపెరగని ప్రయాణం అని కొనియాడారు. నరా వారి పాలెం నుండి నలుగురు సార్లు ముఖ్యమంత్రి అయ్యారని ఆయన సాధించిన విజయాలు అనితర సాధ్యం అన్నారు. అభివృద్ధిపైనే ఆయన రాజకీయం ఆయన స్ఫూర్తితో మంత్రి అనగాని సత్యప్రసాద్ చంద్రబాబు సుపృతంలో ముందుకెళ్ళు నియోజవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యాలు నిర్వహించి ప్రజలు మననాలు పొందుతున్నారని సుబ్బయ్య తెలియజే చేశారు. ఈ సందర్భంగా భారీ కేకును కత్తిరించి చంద్రబాబు జిందాబాద్ అనగాని నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినందాలతో కేకును పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు సురేష్ యాదవ్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పచ్చిపట్ల గంగరాజు, బిసి సంఘము నాయకుడు కొనికి వెంకటరావ టిడిపి నాయకులు గాలి రాజు. కేసన మోహన్ రావు ,కన్నా మీరయ్య, నాయకులు కార్యకర్తలు అదిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పండిన పంటకు గిట్టుబాటు ధర లేక వైట్ బర్లీ పుగాకు నిప్పు



రాజవొమ్మంగి, ఏప్రిల్ 20 జనం రిపోర్టర్:కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పెట్రోల్ పోసి నిప్పు పెట్టి ఘటనా ఆదివారం రాజవొమ్మంగి మండలంలో జరిగింది.వివరాల్లోకి వెళితే అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని బడదనాంపల్లి గ్రామంలో ఆదివారం వైట్ బర్లీ పుగాకు కొనుగోళ్ళు జరుగుతున్న నేపథ్యంలో బడదనాంపల్లి గ్రామానికి చెందిన రైతు తాను కష్టపడి పండించిన పుగాకు పంటను బేళ్ల కట్టి కొనుగోలు కేంద్రం వద్ద తీసుకువచ్చాడు పుగాకు కంపెనీ గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో మనస్తాపానికి గురై దిక్కుతోచని పరిస్థితుల్లో తన పుగాకు బేళ్లకు పెట్రోల్ పోసి నిప్పు పెట్టి తన ఆవేదనను వ్యక్తం చేసాడు స్థానికులను ఈ సంఘటన కలసివేసింది ఈ సంఘటన వద్ద స్థానిక రైతులు మాట్లాడుతూ పుగాకు పంటకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు

## ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కృషివలుడు సిఎం నారా చంద్రబాబునాయుడు

నిజాంపట్నం ( జనం రిపోర్టర్ ) : తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి జన్మదిన వేడుకలను ఆదివారం నిజాంపట్నం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కృషివలుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి సీఎం చంద్రబాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాతా నాగేశ్వరరావు, ఖాదర్ బాబు, నరసింహమూర్తి, ఇమ్రాన్ ఖాన్, ఖుషి. దాసరి బిక్షాలు. జిలాని, సిద్ధాంతి నాగరాజు, టీడీపీ కార్యకర్తలు, టీడీపీ అభిమానులు పాల్గొన్నారు....

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



మొగల్తూరు, ఏప్రిల్20 జనం రిపోర్టర్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు మండల టీడీపీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీబొమ్మల సెంటర్ లో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, మండల టీడీపీ అధ్యక్షుడు గుబ్బల నాగరాజులు చంద్రబాబు జన్మదిన కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కత్తిమండ ముత్యాలరావు, కలిదిండి కుమార్ బాబు, బొల్లా చంటి, మామిడిశెట్టి సత్యనారాయణ, పాలా రాంబాబు, కవురు నాగేశ్వరరావు, పంపన భగవాన్, గుండు శ్రీను , కొల్లాటి భోగరాజు, మోకా .ఏడుకొండలు ,జనసేన నాయకులు దేశంశెట్టి శ్రీను, ముక్కు పుల్లయ్యానాయుడు, బోణం నర్సింహరావు ,లక్కు బాలాజీ, వెలిది పుల్లారావు , మెండు రాజేష్ ,కొత్తపల్లి నాగరాజు,గురుజు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరులో ఘనంగా క్రీస్తు పునరుద్దాన వేడుకలు...





పొన్నూరు ఏప్రిల్ 20. జనం రిపోర్టర్ :గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో ఆదివారం ఏసు క్రీస్తు ప్రభువు పునరుద్దానమైన పర్వదినం (ఈస్టర్) ను పురస్కరించుకొని పాత పొన్నూరు, నిడుబ్రోలు ఏ ఇ ఎల్ సి, రావు గారి చర్చి లలో ఈస్టర్ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో క్రైస్తవ సోదరులు నిర్వహించారు. సమస్త మానవాళికి పాపక్షమాపణను అనుగ్రహించి రక్షణ భాగ్యాన్ని కలిగించిన తండ్రి కుమారుడైన ప్రభువైన ఏసుక్రీస్తు చనిపోయి సమాధి చేయబడి తిరిగి మూడవ దినమున లేచి మానవులకు రక్షణ కలిగించాడు అని ఏర్పాటు చేసిన ప్రార్థనల లొ వాక్యోపదేశకులు దైవ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా క్రైస్తవ విశ్వాసులు ఆదివారం తెల్లవారుజామున మూడు గంటలకే లేచి సమాధుల తోటల వద్దకు వెళ్లి చనిపోయిన తమ పూర్వీకుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## ఘనంగా సిఎం జన్మదినోత్సవ వేడుకలు



నిజాంపట్నం(జనం రిపోర్టర్) :కూచినపూడిలో ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు కూచినపూడి. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు కూచినపూడిలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి నల్లపాటి ఎల్లయ్య అధ్యక్షుత వహించారు కొలసాని రాము మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని నిర్మాణంలో భాగంగా ఆయన వేల కోట్లు నిధులు తెచ్చి అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు . ఈ కార్యక్రమానికి ఎంపిటిసి బొర్రా సురేంద్ర మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని కొని ఆడారు. కూచినపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకట్ యాదవ్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని ఇప్పుడు తిరిగి రాష్ట్ర అభివృద్ధి స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దుతున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వెయ్యి మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దున్న సంగీతరావు యిమ్మడిశెట్టి శ్రీనివాసరావు రాగం కళ్యాణ్ పుప్పాల నాగయ్య బొర్రా సాంబశివరావు కొలసాని శ్రీనివాసరావు జనసేన నాయకులు వెంకటేశ్వరరావు ముక్కంటి బొర్రా శ్రీరామ్మూర్తి సోమేష్ తదితరులు పాల్గొన్నారు

## తెదేపా కార్యాలయంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు







పొన్నూరు ఏప్రిల్ 20 .జనం రిపోర్టర్ :గుంటూరు జిల్లా, పొన్నూరు సీఎం చంద్రబాబు నాయుడు జన్మదినం పురస్కరించుకొని ఆదివారం పొన్నూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ల మాట్లాడుతూ 40 ఏళ్లుగా ప్రజాసేవ చేస్తూ గత ఎన్నికల్లో గెలుపొంది రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు అని కొనియాడారు. తెదేపా శ్రేణులు పాల్గొన్నారు..

## ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు



నిజాంపట్నం (జనం రిపోర్టర్) : రాష్ట్ర ముఖ్యమంత్రి 75 వ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం నిజాంపట్నం లో జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో ఆయన నివాసంలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు టిడిపి. జనసేన. నాయకులు కార్యకర్తలు మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అందిపుచ్చుకున్నరని పీజీలో ఉండగానే రాజకీయ అరంగ్రేటం చేశ డన్నారు. చంద్రబాబు నాయుడు ఆ పేరు ఒక బ్రాండ్ అయనది అసద్ధారణ ప్రస్థానం ఆలుపెరగని ప్రయాణం అని కొనియాడారు. నరా వారి పాలెం నుండి నలుగురు సార్లు ముఖ్యమంత్రి అయ్యారని ఆయన సాధించిన విజయాలు అనితర సాధ్యం అన్నారు. అభివృద్ధిపైనే ఆయన రాజకీయం ఆయన స్ఫూర్తితో మంత్రి అనగాని సత్యప్రసాద్ చంద్రబాబు సుపృతంలో ముందుకెళ్ళు నియోజవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యాలు నిర్వహించి ప్రజలు మననాలు పొందుతున్నారని సుబ్బయ్య తెలియజే చేశారు. ఈ సందర్భంగా భారీ కేకును కత్తిరించి చంద్రబాబు జిందాబాద్ అనగాని నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినందాలతో కేకును పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు సురేష్ యాదవ్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పచ్చిపట్ల గంగరాజు, బిసి సంఘము నాయకుడు కొనికి వెంకటరావ టిడిపి నాయకులు గాలి రాజు. కేసన మోహన్ రావు ,కన్నా మీరయ్య, నాయకులు కార్యకర్తలు అదిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ



రాజవొమ్మంగి, ఏప్రిల్ 20 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోదవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక తెదేపా నేతలు కార్యకర్తలు అభిమానులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన ఆదివారం కేక్ కటింగ్ నిర్వహించి చంద్రబాబు నాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు



కార్యక్రమంలో పెద్దిరాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అంటే ఒక విజన్ అని,రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు పడుపడే వ్యక్తి మన చంద్రబాబు నాయుడు ని కొనియాడారు.అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకు వెళ్ళి పండ్లు రొట్టెలు రోగులకు అందజేశారు ఈ కార్యక్రమంలో పిఎంసి చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్, జెట్టి మధు శేఖర్,చెక్కా లోవరాజు, రాజు,పెదిరెడ్ల సత్యనారాయణ,మలిరెడ్డి గోవింద్, తదితరులు పాల్గొన్నారు

## ఆర్ అండ్ ఆర్ గ్రామ సభలను నిర్వహిస్తున్న ఐ టి డి ఏప్రాజెక్టు ఆఫీసర్



ఎటపాక (జనం రిపోర్టర్) :ది. 22.04.2025 నాడు అల్లూరి సీతారామరాజు జిల్లా,చింతూరు మరియు వీఆర్ పురం మండలాల లోని పోలవరం మొదటి ఫేజ్ 1 లో ముంపు కు గురి అవుతున్న 32 గ్రామాలలో భాగంగా చింతూరు మండలంలోని కోడేరు మరియు పురం మండలంలో రామవరం, రామవరం పాడు, అడవి వెంకన్న గూడెం, గుండు గూడెం, ప్రతిపాక గ్రామాలలో భూ సేకరణ మరియు ఆర్ %డ% ఆర్ గ్రామ సభలు నిర్వాసితుల యొక్క గ్రామాలలో నిర్వహిస్తున్నట్టు ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు వారు ఈ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ గ్రామ సభలో ఆర్ %డ% ఆర్ ప్యాకేజీ వివరాలు మరియు భూమికి భూమి , ఆర్ ఆర్ కాలనీ లకు భూమి వంటి అంశాలపై గ్రామ సభ నిర్వహించడం జరుగుతుంది. అదే విధంగా ఈ గ్రామ సభలో ఆర్ ఆర్ ప్యాకేజీ కి అర్హుల మరియు అనర్హుల వివరాలు వెల్లడించడం జరుగుతుంది అని చెప్పినారు. సదరు ఆర్ ఆర్ ప్యాకేజీ సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో వెంటనే అదే గ్రామ సభలోని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వారికి అర్జీ సమర్పించవచ్చు.

# దళిత రత్న అవార్డు అందుకున్న జోగు వెంకట్:



### అవార్డు అందజేసిన ఎమ్మెల్యే కే. పి. వివేకానంద:

### హర్షం వ్యక్తం చేసిన దళిత నాయకులు-జర్నలిస్ట్ లు

### తన మాట-పాటల తో ప్రజా చైతన్యం:

### ప్రజా కవి-గాయకుడిగా పీడీత ప్రజల గొంతుకైన వెంకట్:

### దండోరా ఉద్యమంలో దండు కట్టి:.....

### తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా...:

### సామాజిక ఉద్యమకారున్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం:

కుత్బుల్లాపూర్ (జనం రిపోర్టర్) :సామాజిక ఉద్యమాలలో సుధీర్ఘ కాలంగా క్రియాశీలకంగా పని చేస్తున్న ప్రజాకవి,గాయకుడు, దళిత ఉద్యమ నాయకుడు జోగు వెంకట్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి దళిత రత్న అవార్డు అందుకున్నాడు.భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే. పి. వివేకానంద చేతుల మీదుగా వెంకట్ దళిత రత్న అవార్డు అందుకున్నారు.మాదిగ జర్నలిస్ట్ ఫోరం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కన్వీనర్ గా పనిచేస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రాంతంలో దళిత ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడు.ఉమ్మడి నల్గొండ జిల్లా తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన జోగు వెంకట్ ముప్పై ఏళ్లుగా ఏంఆర్పీఎస్ లో వివిధ దశల్లో పనిచేస్తున్నాడు.మాదిగ దండోరా ఆధ్వర్యంలో జరిగిన ప్రతీ పోరాటం లో ఎన్ని ఆటు పోట్లు ఎదురైనా నమ్ముకున్న సామాజిక న్యాయ సిద్ధాంతం కోసం పని చేసాడు. అదేవిదంగా తెలంగాణ రాష్ట్ర సాధనకై జరిగిన ఉద్యమంలో కవి-గాయకుడిగా ప్రజలను చైతన్యం చేసాడు.ఉద్యమాల గడ్డ జగద్గిరిగుట్ట కేంద్రంగా దళిత బహుజన సామాజిక ఉద్యమాల్లో తన మాట,పాట ద్వారా దళిత ప్రజానీకాన్ని ప్రజా ఉద్యమాల్లో భాగస్వామ్యం అయ్యేలా కృషిచేసాడు.ఎక్కడ దళిత, గిరిజన, మైనార్టీ ప్రజలపై దాడులు జరిగినా, అవమానం ఎదుర్కొన్నా ప్రశ్నిస్తూ దళిత యువతను చేత్తన్యం చేస్తున్న జోగు వెంకట్ ను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి దళిత రత్న అవార్డు ఇవ్వడం పట్ల పలువురు సామాజిక ఉద్యమకారులు,ఆయన ఉద్యమ సహచరులు, జర్నలిస్ట్ లు హర్షం వ్యక్తం చేసారు.ఈ సందర్బంగా జోగు వెంకట్ మాట్లాడుతూ దళిత రత్న అవార్డు రావడం తాను ఇన్నాళ్లు చేసిన సామాజిక ఉద్యమాలకు, సమాజ సేవకు గుర్తింపు అని మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ స్ఫూర్తిగా మున్ముందు పీడీత వర్గాల హక్కుల కోసం పోరాటం చేస్తానని పేర్కొన్నాడు.ఎమ్మెల్యే వివేకానంద కు ఈ సందర్బంగా ఆయన కృతజ్ఞతలు తెలిపాడు.

## మోటుపల్లిని టీడీపీలో చేర్చుకోవడం అవివేకం.

### కార్యకర్తల మనోభావాలకు విరుద్ధ నిర్ణయాలు తీసుకుంటున్నారు. టీడీపీ సినియర్ నాయకుడు పడవల సూర్యనారాయణ.



మొగల్తూరు, ఏప్రిల్ 20 జనం రిపోర్టర్: మొగల్తూరు సహకార సంఘ మాజీ అధ్యక్షుడు మోటుపల్లి రామభాస్కరరావును తెలుగుదేశం పార్టీలో చేర్చుకోవడం అవివేకమేనని సీనియర్ టీడీపీ నాయకుడు పడవల సూర్యనారాయణ ఆరోపించారు. ఆదివారం సాయంత్రం ఆయన మొగల్తూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామభాస్కరరావు మొగల్తూరు సహకార సంఘ అధ్యక్షుడుగా సుదీర్ఘకాలం పని చేసి అనేక పార్టీలు మారి కోట్లాది రూపాయలకు అవినీతికి పాల్పడి సహకార సంఘాన్ని నిర్వీర్యం చేశాడన్నారు. మొగల్తూరు ప్రాంత రైతులు, తెలుగుదేశం కార్యకర్తలకు ఇష్టం లేని విధంగా నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు మండల స్థాయి కార్యకర్తల సమావేశం పెట్టకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని పార్టీలో చేర్చుకున్న విషయంపై కార్యకర్తలను మనోవేదనకు గురి చేసిందన్నారు. తాను మొగల్తూరులో సొసైటీలో రామభాస్కరరావు చేసిన అవినీతి పై పోరాడానని గత ప్రభుత్వంలో వైసీపీలో ఉన్న రామభాస్కరరావు నాటి ఎమ్మెల్యే ప్రసాదరాజును పట్టుకుని సొసైటీ అవినీతిపై 51వ విచారణను నిలుపు చేసేందుకు కోర్టులు నుండి అనుమతి రాకపోవడంతో నాటి సహకార మంత్రి నుండి స్టే తెచ్చారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తాను సహకార మంత్రి దృష్టికి తీసుకువెళ్ళి వైసీపీ మంత్రి ఇచ్చిన స్టేని రద్దు చేయించడంతో కొత్త ప్రభుత్వంలో సొసైటీలో తిరిగి 51వ విచారణ మొదలైందన్నారు. మరికొద్ది రోజుల్లో ఈ విచారణ పూర్తి కానుందని విచారణ ద్వారా మోటుపల్లి చేసిన అవినీతి బయటపడే సమయంలో అధికారంలో ఉన్న తెలుగుదేశంలో చేరితే పార్టీ నాయకులు ఆయనను కాపాడతారని ఉద్దేశ్యంతోనే ఆదివారం తిరిగి తెలుగుదేశం లో చేరారని ఈవిషయం మండలంలోని ప్రతీ కార్యకర్తలకు తెలుసని ఆయన వివరించారు. అవినీతి ఆరోపణలుతో ఉన్న రామభాస్కరరావును తెలుగుదేశంలో చేర్చుకోవడం పార్టీకి కళంకం తెచ్చేవిధంగా ఉందని ఆయన ఆరోపిస్తూ తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు.

## ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కృషివలుడు సిఎం నారా చంద్రబాబునాయుడు



నిజాంపట్నం (జనం రిపోర్టర్) :తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి జన్మదిన వేడుకలను ఆదివారం నిజాంపట్నం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కృషివలుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి సీఎం చంద్రబాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాతా నాగేశ్వరరావు, ఖాదర్ బాబు, నరసింహమూర్తి, ఇమ్రాన్ ఖాన్, ఖుషి. దాసరి బిక్షాలు. జిలాని, సిద్ధాంతి నాగరాజు, టీడీపీ కార్యకర్తలు, టీడీపీ అభిమానులు పాల్గొన్నారు....

## ఆన్లైన్ బైబిల్ క్విజ్ లో విజేతలకు బహుమతులు




చాట్రాయి. (జనం రిపోర్టర్) :ఏలూరు నూజివీడు నియోజకవర్గం చాట్రాయి మండలం పర్వతాపురం గ్రామానికి చెందిన కల్లేపల్లి రాజేష్ ఆన్లైన్ బైబిల్ క్విజ్ ఈ శ్రమల దినములు 40 రోజులు బైబిల్ క్విజ్ పెట్టడం జరిగింది. మొత్తం 50 మార్కులకు బపెట్టడం జరిగినది. ఈ పోటీలో విజేతలు మొదటి బహుమతి బొబ్బిలి. దుర్గా భవాని (ఏలూరు.), రెండవ బహుమతి రేవులగడ్డ.మేహన మెరిసి (ఏలూరు ),మూడవ బహుమతి అబ్బ దాసరి. శ్రీను (అంకంపాలం), నాలుగోవ బహుమతి కందికొండ యేసేపు (పోలవరం) ఐదవ బహుమతి బయగాని.మల్లికార్జున రావు (పర్వతాపురం),పొందినట్లు కల్లేపల్లి రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగ రాజేష్ మాట్లాడుతూఏసుక్రీస్తు చేసిన మంచి బోధనలు, స్వస్థతలు గురించి అందరికీ తెలియజేయాలని ఒక ఆసక్తి ఉందని గత ఐదు సంవత్సరాలుగా క్రిస్టమస్ సందర్భంగా కొన్ని గ్రామాల చర్చీల యందు బైబిల్ ఎగ్జామ్ పెట్టడం జరిగేదని తెలిపారు. ఆ ఆసక్తితో ఓన్లీ క్రిస్టమస్ అనే సందర్భం కాకుండా ప్రతిరోజు బైబిల్ నుంచి ఒక క్వశ్చన్ ఇవ్వాలని ఆసక్తి కలిగిందని, అది నా యొక్క వాట్సాప్ స్టేటస్ ద్వారా ప్రశ్నించడం జరుగుతుందని, నాయొక్క వాట్సాప్ కాంటాక్ట్స్ ఉన్న వ్యక్తులు ఆన్సర్ చెప్పిన వాళ్ళకి బహుమతులు ఇవ్వటం జరుగుతుంది. నేను ఇలా చేయటం మంచి ఆలోచన అని నీకు నేను సహాయంగా ఉ గిఫ్ట్ లో నేను ఇస్తానని ముందుకు వచ్చి నాకు సపోర్ట్ చేసినందుకు రేపాక మోహన్ కు ధన్యవాదములు తెలుపుతున్నాను. ఈ బహుమతులు ఈస్టర్ పండగ రోజున నేరుగా వాళ్ళ చర్చికి వెళ్లి వాళ్ళ పాస్టర్స్ లతో కలిసి ఈ బహుమతులు ఈయటం జరిగింది. ఇంకా ఎలా చాలామంది దేవుని బోధనలు,స్వస్థతలు, అద్భుతాలు గురించి మంచి జ్ఞానమును తెలుసుకోవాలని కోరుకుంటున్నాను. అదేవిధంగా వాట్సప్ కాంటాక్ట్స్ ద్వారా బైబిల్ నుంచి క్వశ్చన్ ఇవ్వటం జరుగుతున్నది. ఇక ముందు ఎవరైనా ఈ బైబిల్ క్విజ్ లో పాల్గొనాలి అంటే నా కాంటాక్ట్ నెంబర్ 9652 077560 ఈ నెంబర్ కి వాట్సాప్ స్టేటస్ ద్వారా క్యూస్షన్స్ వస్తుంటాయి. ప్రతి ఒక్కళ్ళు బైబిల్ ఆసక్తి విషయాలు ఎన్నో తెలుసుకుంటారని అలా మంచి ఆలోచనతో చేస్తున్నానని తెలిపారు.

## బోనమెత్తి గర్జించిన గౌడ బిడ్డలు.....

### గౌడ కులభాంధవులతో కిక్కిరిసిన పోచమ్మ దేవాలయం....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 20. ఆదివారం గౌడ కుల భాంధవులు పోచమ్మ బోనాలతో వాడవాడల నుండి తరలిరాగా.. పోచమ్మ ఆలయం ప్రాంగణం ఒక పండుగ వాతావరణంలా కానవచ్చింది.గోదావరిఖని పట్టణ గౌడ బిడ్డలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న గౌడ కుల సంఘం, రేణుక ఎల్లమ్మ దేవాలయం కమిటి ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ బోనాల జాతర ఆదివారంతో మొదలైంది. గౌడ కులస్తులు తమ ఐక్యతను చాటుతూ ఇంటికో బోనంతో తరలివచ్చి పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించారు.



గోదావరిఖని పట్టణంలోని ప్రతి డివిజన్ నుండి గౌడ ఆడబిడ్డలు బోనాలతో తరలిరాగా, పోచమ్మ దేవాలయ ప్రాంగణం కన్నుల పండుగగా కనిపించింది. గౌడ యువత హుషారైన స్టెప్పులతో ఎండకు అలసిపోయిన వారిలో ఉత్తేజాన్ని నింపారు. గౌడ కుల ఖ్యాతిని ప్రతిబింబించేలా జై ఎల్లమ్మ తల్లి, జై గౌడ అంటూ హుషారుగా స్టెప్పులు వేశారు. పంబాల వారిచే ఆలయ ప్రాంగణంలో పటాలను వేయించి, మేక పిల్లను గావ్ పట్టే ఘట్టాలను రక్తి కట్టించారు. ట్రయల్ లోనే గౌడ కులస్తుల కీర్తిని చాటిచెప్పేలా పోచమ్మ బోనాలతో మొదలుపెట్టగా, ఇక మంగళవారం జరుగనున్న రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పూర్తి సినిమా ఎలా ఉంటుందో అన్న ఆసక్తిని కలిగించారు.

## ఈ రోజు నిర్వహించే ప్రజావాణి రద్దు....

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....




రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 20. పెద్దపల్లి కలెక్టరేట్ లో సోమవారం 21.ఏప్రిల్.2025 నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భూభారతి కొత్త ఆర్ఓఆర్ రెవిన్యూ చట్టం అమలు నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నందున, అధికారులంతా ఆ సదస్సులకు హాజరు కావలసిన ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు తెలిపారు.

## రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రానికి తాత్కాలికంగా ఇంటిగ్రేటెడ్ స్థలాన్ని కేటాయించిన ఎమ్మెల్యే



చొప్పదండి,(జనం రిపోర్టర్) :చొప్పదండి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు వరి,మొక్కజొన్న, చిరు దాన్యాలు తదితర పంటలను చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కు తీసుకొస్తారు.ప్రస్తుత యాసంగి సీజన్లో పంట దిగుబడులు ఎక్కువగా రావడం వల్ల మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రం రైతులు తీసుకొచ్చిన కుప్పలతో నిండిపోగా మార్కెట్ యార్డ్ పక్కనే నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లోని ఖాళీ స్థలాన్ని తాత్కాలికంగా వాడుకోవడానికి అనుమతులు ఇవ్వాలని రైతులు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ ఆధ్వర్యంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో చరవాణిలో మాట్లాడి రైతుల సౌకర్యార్థం స్థలం కేటాయించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఆదివారం రోజున మార్కెట్ పాలకవర్గ సభ్యులతో మున్సిపల్ కమిషనర్ అట్టి స్థలాన్ని పరిశీలించి రైతుల సౌకర్యార్థం వినియోగంలోకి తీసుకురావడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు,కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, సొసైటీ కార్యదర్శి తిరుపతి రెడ్డి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కడారి శంకర్, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు,పెద్ది రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మేమున్నామంటూ అనారోగ్యంతో మృతి చెందిన

### మహిళా కి ఉచిత అంబులెన్స్ ఏర్పాటు చేసిన ముస్లిం మత పెద్దలు




తెలుగు దినపత్రిక విజయనగరం టౌన్: (జనం రిపోర్టర్) :విజయనగరం యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనారోగ్యం బారిన పడి మృతి చెందిన మహిళా కు ఆదివారం నాడు దాతల సహకారంతో అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం ,కొనికి గ్రామానికి చెందిన షేక్ కరీమున్ మతిస్థిమితం లేక జామి చేరుకున్నారు అక్కడ విలేకరి రమణ మరియు జామి పోలీసులు కలిసి విజయనగరం ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు సుమారు 21 రోజులు ట్రీట్మెంట్ జరిగినా అనంతరం ఆవిడ మరణించారు వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు ఈరోజు వారు రాగా మృతదేహాన్ని తీసుకువెళ్లడానికి కూడా వారి దగ్గర డబ్బులు లేని సమయంలో జామి కానిస్టేబుల్ కుమార్, విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్. ఇల్తమాష్ కు, కానిస్టేబుల్ షఫీకు సమాచారం అందించారు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి సంబంధిత విషయాన్ని ముస్లిం మత పెద్దలకు తెలియజేసి అందుబాటులో ఉన్న దాతలు షేక్ ముజ్జు, రాఖీబ్, నయీమ్, రెహమాన్, ఏటీకే అధ్యక్షులు ఖలీల్ బాబు, ఇర్ఫాన్, మెహబూబ్ షరీఫ్() ఏర్పాటుచేసిన ఫ్రీజర్ అంబులెన్స్ లో వారి గమ్యస్థానానికి అంబులెన్స్ ఏర్పాటు చేసి పంపించడం జరిగింది ఈ కార్యక్రమంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ సభ్యులు రాయల్ క్యాబ్స్ శరత్,అశోక్, సాయి, రాము, రఘు, పీ. రఘు, విజయ్ కాంత్, వర్మ, వినయ్, తదితరులు పాల్గొన్నారు

## ఆసుపత్రిలో రోగులకు చల్లటి త్రాగునీటి వాటర్ డిస్పెన్సర్ ఏర్పాటు .-వాటర్ కూలర్ లను ప్రారబించిన ఎమ్మెల్యే జారే



అశ్వారావుపేట, ఏప్రిల్ 20(జనం )అశ్వారావుపేటలో వేసవి తాపం ఎక్కువ అవ్వడం తో రోగులకు చల్లని త్రాగు నీటి అవసరాన్ని డిసిహెచ్ఎస్ రవి బాబు ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జిల్లా కలెక్టర్ జితిష్ వి పాటిల్ ను సంప్రదించి, అశ్వారావుపేట ఏరియా వైద్యశాలకి రెండు చల్లని వాటర్ డిస్పెన్సర్ లను మంజూరు చేపించడం జరిగింది. ఆదివారం నాడు స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రారంభించారు. రోగులకు చల్లని నీరు తాగడఁనికి కృషి చేసిన జారే ఆదినారాయణ కు , జిల్లా కలెక్టర్ జీటేష్ వి పాటిల్ కు, రవి బాబు కు, మెడికల్ సుపరడెంట్ రాధ రుక్మిణి కు ధన్యవాదాలు తెలిపారు. మండు వేసవిలో చల్లని త్రాగునీటి సౌకర్యం కల్పించినదుకు రోగులు, వారి బంధువులు హర్షం వక్తం చేశారు.

## పొన్నూరులో ద్వితీయ శ్రేణి నాయకుల అండదండతో అక్రమ మట్టి రవాణా..




పొన్నూరు ఏప్రిల్ 20 .జనం రిపోర్టర్: నియోజకవర్గ పరిధిలో అనుమతి లేని అక్రమ మట్టి, ఇసుక ,బుసక, గ్రావెల్ మైనింగ్ తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అనేక సార్లు మీడియా ముందు అధికారులకు కఠినంగా ఆదేశాలు జారీ చేశారు. పొన్నూరు ప్రాంతంలో స్థానిక ఎమ్మెల్యేకి తెలియకుండా ద్వితీయ శ్రేణి నాయకుల అండదండలతో కొందరు మట్టి మాఫియా చేతులు కలిపి రాత్రి , పగలు తేడా లేకుండా దజన్ల కొద్ది టర్బో లారీలతో పచ్చల తాడిపర్రు గ్రామంలోని అక్రమ లేఔట్ కు మట్టిని తరలిస్తున్నారు. నెల రోజుల నుండి యదేచ్ఛగా పట్టణ ప్రాంతంలో నుండి తరలిస్తున్న మట్టిని తరలిస్తున్న సంబంధిత మైనింగ్, రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవటం తో ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఎమ్మెల్యే సూచనల మేరకు మట్టిని తరలిస్తున్నామని అన్ని అధికారాలు ఉన్నాయని సంబంధిత మట్టి మాఫియా బహిరంగంగా ప్రచారం చేస్తున్నారు. అక్రమ మట్టి మాఫియా తరలింపు పై కొందరు మీడియా ప్రతినిధులు పొన్నూరు తహసిల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ ను వివరణ కోరగా మొక్కుబడిగా ఒక్క మట్టి లారీని మాత్రమే అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. దజన్ల కొద్ది తిరుగుతున్న టర్బో లారీల సంగతి ఏమిటని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ తతంగం అంతా పార్టీలోని ద్వితీయ శ్రేణి నాయకుల కనుసన్నల్లోనే జరుగుతున్నట్లు సమాచారం. అసలు విషయం స్థానిక ఎమ్మెల్యే దృష్టికి వెళ్లలేదని కొందరు పార్టీలోని శ్రేణులు బహిరంగంగా వివరించారు . నిబంధనలకు లోబడి మట్టిని తరలిస్తే స్థానిక సంస్థలకు మెండుగా ఆదాయం వస్తుందని రెవెన్యూ శాఖ అధికారులు చెప్పకనే చెబుతున్నారు. పారదర్శక పాలన అందిస్తున్న ప్రభుత్వంపై చెడ్డ పేరు రాకముందే ఈ విషయమై జిల్లాస్థాయి అధికారులు చర్యలు తీసుకొని ప్రభుత్వ ఖజానాకు ఆదాయం సమకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## టిడిపిలో చేరిన ఊసరవల్లి మోటుపల్లి.... ఆగ్రహం వ్యక్తం చేస్తున్న టిడిపి శ్రేణులు...

### సొసైటీ కుంభకోణం నుండి బయటపడడానికేనా..




మొగల్తూరు ఏప్రిల్ 20 జనం రిపోర్టర్: రాజకీయాల్లో ఊసరవెల్లి, వైసిపి నాయకులు , మొగల్తూరు సొసైటీ మాజీ చైర్మన్ మోటుపల్లి రామ భాస్కర్ రావు ఆదివారం నరసాపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అయితే మోటుపల్లి తెలుగుదేశం పార్టీలో చేరడంతో నియోజకవర్గ టిడిపి శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొగల్తూరు సొసైటీ చైర్మన్ గా సుదీర్ఘకాలం పనిచేసిన మోటుపల్లి రామ భాస్కరరావు సొసైటీలో కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారు. ఈయన చేసిన అవినీతిపై 51 ఎంక్వయిరీ కూడా పడింది. ఎంక్వైరీ అనంతరం మోటుపల్లి పై సహకార సంఘం ఉన్నత అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేసే ప్రక్రియలో ఉండగా, ఈ కేసుల నుండి తప్పించుకోవడానికి మోటుపల్లి అధికార పార్టీ అయినా తెలుగుదేశం పార్టీలో చేరారు. దీంతో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఇదెక్కడి దారుణమని పార్టీ అధిష్టానాన్ని ప్రశ్నిస్తున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలో కొనసాగే మోటుపల్లి రామ భాస్కరరావు ను టిడిపిలో చేర్చుకోవడం పై పార్టీ నాయకులు గుర్రుమంటున్నారు. మోటుపల్లి విషయానికి వస్తే ముందుగా తెలుగుదేశం పార్టీలో ఆయన రాజకీయ భవిష్యత్తు ప్రారంభమైంది. తెలుగుదేశం పార్టీలో మండల టిడిపి అధ్యక్ష పదవిని అధిరోహించడంతో పాటుగా, మొగల్తూరు సొసైటీకి జరిగే కాలిక చైర్మన్ గా పనిచేశారు. ఈ కాలంలోనే మోటుపల్లి సొసైటీలో కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారు. 2019లో వైసిపి పార్టీ అధికారంలోకి రావడంతో తాను చేసిన మోసాలను కప్పిపుచ్చుకోవడానికి వైసీపీలో చేరారు. ప్రస్తుతం మోటుపల్లి సొసైటీ కుంభకోణం పై తుది నివేదిక సిద్ధం అయింది. అయితే ఇప్పటికే సహకార సంఘం ఉన్నత అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ పరిస్థితుల్లో అధికార పార్టీ తెలుగుదేశంలోకి ఆయన చేరడంతో కేవలం సొసైటీ కుంభకోణం నుండి బయటపడడానికే పార్టీలో చేరారు అనే విమర్శలు బహిరంగనే వినిపిస్తున్నాయి. మోటుపల్లి చేరికను టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు స్వాగతించడంలో ఆంతర్యం ఏమిటో తెలియక టిడిపి శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఇటువంటి కుంభకోణాలు చేసే వ్యక్తిని టిడిపి పార్టీలోకి చేర్చుకోవడం వల్ల పార్టీ తీవ్రంగా నష్టపోతుందని కొత్తాట గ్రామానికి చెందిన పడవల సూర్యనారాయణ ఆవేదన వ్యక్తం రెండు మూడు రోజుల్లో మొగల్తూరు మండలం నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చంద్రబాబును కలిసి తమ ఆవేదనను వెళ్ళబుచ్చుకోవడానికి సిద్ధపడుతున్నారు.

## డివిజన్ హసన్ పర్తి లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) :రాజ్యాంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో మరియు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలంటూ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం రోజున వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ హసన్ పర్తి టౌన్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి జై బాపు,జై భీమ్, జై సంవీధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రకు ముఖ్య అతిథిగా ఏఐసిసి కార్యదర్శి తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ విశ్వనాథన్ పెరుమాళ్ హాజరై పాదయాత్రలో పాల్గొనడం జరిగిందిఈ సందర్భంగా ఏఐసిసి కార్యదర్శి తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ విశ్వనాథన్ పెరుమాళ్ మాట్లాడుతూబిజెపి అంబేద్కర్‌ను అవమానిస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లు ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేస్తామన్నారు. పార్లమెంట్ సాక్షిగారాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెడ్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి గ్రామంలో డివిజన్లో వార్డ్ లో పాదయాత్ర చేయాలనీ విశ్వనాథన్ పెరుమాళ్ అన్నారు.అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమిందని, జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్లాలని అన్నారు.జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ ఆశయలకు తగ్గట్టుగానే ఇక్కడ రాష్ట్రప్రభుత్వం విధి విధానాలను రూపొందిస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.బిసి కులగనన, ఎస్.సి. వర్గీకరణ బిల్లులు ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందని అన్నారు.జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమంలో కలిసి కట్టుగా విచ్చేసి కార్యాచరణలో భాగస్వామ్యం కావాలని పిలుపు నివ్వడం జరిగింది.వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూపార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెడ్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజేపి రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యంగా స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలనా సాగిస్తుంది.నేడు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదని, ప్రధానికి పేద ప్రజలకంటే బడా బాబులే ముఖ్యం అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని ,అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎఐసిసి కోఆర్డినేటర్ పులి అనిల్ కుమార్, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హాసన్పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీర సుధాకర్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, నాయకులు మేడిపెల్లి మదన్ గౌడ్, గొర్రె కిరణ్, నరసింహారరాములు ఎల్ఐసి వెంకన్న, అర్రెల్లి వెంకటస్వామి, తల్లా మధు, వీసం సురేందర్ రెడ్డి, మండల,వ గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ అద్దంకిని కలిసిన రాజభద్రయ్య



హసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్) :హసన్ పర్తి :ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ను టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బండెల రాజభద్రయ్య ఆదివారం హన్మకొండలోని హరిత హోటల్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాజభద్రయ్య ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కు బోకే అందించి, శాలువాతో ఘనస్వాగతం పలికారు.రెండు రోజుల పాటు హరిత హోటల్ లో జరిగే ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశంలో పాల్గొనడానికి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ హన్మకొండకు వచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్, బొడ్డు ప్రసాద్, బాబు, అదరసాని శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు చాకలి మల్లేశం ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) : శంకర్‌పల్లి: ఏప్రిల్ 20: శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి సింగాపురం వార్డుకు చెందిన స్నేహ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్



క్రీడాకారులకు ఆదివారం చాకలి మల్లేశం దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం క్రికెట్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు తన వంతు సాయం ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు దశరథ్, మల్లేష్, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, సతీష్ కుమార్, సాయికుమార్, మహేందర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## మహిళా పోలీసు స్టేషన్ ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన కే.తరంగిణి




గుంటూరు (జనం రిపోర్టర్) : 2018 బ్యాచ్ కి చెందిన ఎస్సై కే.తరంగిణి సాధారణ బదిలీల్లో భాగంగా ఆదివారం గుంటూరు మహిళా పోలీసు స్టేషన్ నందు బాధ్యతలు స్వీకరించారు. గతంలో గుంటూరు నగరంలోని అరండల్ పేట, నల్లపాడు, కొత్తపేట పోలీసు స్టేషన్ లో కే.తరంగిణి పనిచేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మహిళా పోలీసు స్టేషన్ కు వచ్చే ప్రతి బాధితురాలకి న్యాయం జరిగే విధంగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## సీఎం చంద్రబాబుకు వజోత్సవ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కోడి శ్రీనివాస్..

స్)రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం పోలవరం మండలం కొత్త పట్టిసీమ టిడిపి గ్రామ కమిటీ సభ్యులు కోడి శ్రీనివాస్ సీఎం చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. విజనరీ ఉన్న నాయకుడు, ప్రజలకు సంక్షేమం అందించడంలోనూ రాష్ట్ర అభివృద్ధి పదంలో నడవడానికి ముఖ్యకారకులు సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నాలుగు సార్లు ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మహిళల కు రైతులకు అన్ని వర్గాల ప్రజలకు సుపరిపాలన అందిస్తూ ప్రజా సేవ చేసిన ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. చంద్రబాబు నాయుడు కువజోత్సవ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ చంద్రబాబుకు సంపూర్ణ ఆయుషును, ఆరోగ్యాన్ని, ఆనందాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నానని కోడి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## మేకల రాములు దశదిన కార్యక్రమంలో పాల్గొన్న కోలీ ముదిరాజ్ యువజన రాష్ట్ర అధ్యక్షులు... దూడం రెడ్డి బాబు ముదిరాజ్

గుంటూరు జిల్లా, ఫిరంగిపురం మండలం, వేములూరుపాడు గ్రామంలో "మేకల రాములు" దశదిన కార్యక్రమునకు కోలీ ముదిరాజ్ యువజన రాష్ట్ర అధ్యక్షులు దుడం రెడ్డి బాబు హాజరు కావడం జరిగినది. మేకల రాములు కుమారుడైన మేకల రామ కోటేశ్వరరావుని కలిసి పరామర్శించడం జరిగినది. అలాగే మేకల రాములు గారి చిత్రపటానికి నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పలువురు ముదిరాజ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఈస్టర్ వేడుకల్లో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు యేసు క్రీస్తు త్యాగం గొప్పది -ఆయన సమాధిలో నుండి లేచి పునరుత్థానుడయ్యాడు

ఏసుక్రీస్తు త్యాగం గొప్పదని ఆయన సిలువలో మరణించి సమాధి చేయబడి మూడో రోజు సమాధి నుండి లేచి పునరుత్తానుడయ్యాడని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పేర్కొన్నారు. క్రైస్తవుల పర్వదినం ఈస్టర్ పండుగ సందర్భంగా ఆదివారం మంథని మున్సిపల్ పరిధి శ్రీపాద కాలని సీయోను చర్చిలో ఆయన మాట్లాడుతూ మరణాన్ని గెలిచిన యేసుక్రీస్తును ఆరాధించడం ఎంతో భాగ్యమని. ప్రేమ, సహనం, శాంతికి నిర్వచనం యేసు క్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి దిక్సూచి అని, మానవవాళికి ప్రేమ, శాంతిమార్గం చూపిన మహనీయుడు యేసుక్రీస్తు మానవులందరి పాప క్షమాపణ కోసం సిలువ మరణం పొందాడని. అతడి అనుగ్రహం అందరిపైనా ఉండాలని తెలిపారు. స్థానిక పాస్టర్ దూడ మహేష్ మాట్లాడుతూ యేసు క్రీస్తు పునరుత్థానం క్రైస్తవ చరిత్రలో ఒక కీలకమైన ఘట్టమని, ఇది అతని దైవత్వానికి, శతాబ్దాల క్రితం చేసిన ప్రవచనాల నెరవేర్పుకు అంతిమ రుజువు. ఇది విశ్వాసులకు ఆశ, కొత్త జీవితానికి చిహ్నంగా ఉంది, మరణం అంతం కాదని, పరలోకం, నిత్యజీవం ఉందని నిరూపిస్తుందన్నారు. యేసుక్రీస్తు ప్రభువు సత్యాన్ని ఏనాడు విడనాడలేదని, తను నమ్మిన సిద్ధాంతం కోసం, తనను విశ్వాసించిన వారి కోసం ప్రాణాలు అర్పించిన గొప్పమహ నీయుడని ఆయనను కొనియాడారు. క్రీస్తు బోధనలు అందరూ అవగతం చేసుకొని, సన్మార్గంలో ముందుకెళ్లాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు శీను బాబు స్వీట్లు తినిపించి ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్ మహేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈస్టర్ ప్రత్యేక గీతాలను సీయోను క్వాయర్ బృందం ఆలపించారు. అనంతరం ఈస్టర్ ప్రేమ విందు సహా పంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, సంఘ పెద్దలు ఎం కే జోసెఫ్, మంథని ప్రసాద్, అందే రమేష్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, దాసరి సదానందం, రామగిరి కుమార్, ఈర్ల సదా నందంతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమాదేవి, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంటరి రాజు, సాధుల శ్రీకాంత్, కొయ్యల దేవేందర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహస్వామి నూతన రాజగోపుర ప్రతిష్ట మహా సంప్రోక్షణ మహోత్సవ ఆహ్వానం

:తిరుపతి జిల్లా, గూడూ రు ఆహ్లాదకర మైన వాతావరణంలోకనుమరాయకొండ పై వెలసి యున్న శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నార సింహస్వామివారి దేవస్థానంలో ఏప్రిల్ 20 వ తేది ఆదివారం నుండి 23వ తేది వరకు నూతనంగా నిర్మించిన ఆలయంలో నూతన శ్రీ సుదర్శన నరసింహ స్వామి శ్రీ రామానుజాచార్యులు శిలా విగ్రహంలో నూతన రాజగోపుర ప్రతిష్ట మహా సంప్రోక్షణ మహోత్సవం అత్యంత వైభవంగా కార్యక్రమాలు జరుగు తాయని తెలుపుతూ, భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కనుమరాయ కొండ శ్రీ లక్ష్మీన రసింహస్వామి వారిని దర్శించి తరించాలని ఆలయ నిర్వహకులు కోరుచు న్నారు. కావున భక్తులు అందరు విచ్చేసి స్వామి అమ్మవార్ల ను దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరిం చి శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నారసింహస్వామివారి కృపకు పాత్రు లు కాగలరని కోరుతూ శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నా రసింహస్వామి దేవస్థానం. కనుమ రాయకొండ. అలిమిలి కుందకూరు.

## అమ్మవారి గుడికి 1,50,000 వేల రూపాయలు విరాళం అందజేసిన అక్షర స్కూల్ యాజమాన్యం నగేష్,దామోదర్,మహేష్,

:వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలోని పెద్దమ్మ తల్లి గుడి పునర్నిర్మాణంలో 1,50,000 వేల రూపాయలు విరాళంగా ఇచ్చిన అక్షర స్కూల్ అధినేతలు నగేష్,దామోదర్,మహేష్, విరాళంగా అందజేశారు. పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణ కమిటి అధ్యక్షులు మొగిలి శ్రీధర్ గౌడ్, కి 1,50,000 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటి అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ తో పాటు సభ్యులు ఎం రవికుమార్ యాదవ్, మొగిలి గంగాధర్ గౌడ్, మనివర్ధన్ రెడ్డి ఎస్టీ డీ శ్రీనివాసులు, ఆనంద్, శివానంద్, కర్రె శ్రీను,గోపాల్ యాదవ్ యాదగిరి శెట్టి అక్షర స్కూల్ అధినేత నాగేష్ రమాకాంత్ వడ్ల శ్రీను, రవీందర్, వెంకట్ రాములు, నరేందర్ నరసింహ కోట్ల వెంకటేష్ మేస్త్రి బాలస్వామి, దామోదర్, శివ టఆర్మీఉ, కురుమూర్తి, బాలకృష్ణ, మాల రఘు, పలువురు కమిటి సభ్యులు పాల్గొన్నారు

## బెతేల్ గాస్పల్ ప్రేయర్ మినిస్ట్రీస్ లో పునరుత్థాన కార్యక్రమంలో పాల్గొన్న శ్రీను బాబు

ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మంథని పట్టణంలోని ఎరుకలగుడంలో గల బెతేల్ గాస్పల్ ప్రేయర్ మినిస్ట్రీస్ లో జరిగిన పునరుత్తాన ఆరాధనలో పాల్గొన్న క్రైస్తవులకు ఏసుక్రీస్తు పునరుత్థానని సందర్భంగా శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు మాట్లాడుతు...యేసుక్రీస్తు అందరిని ఒకే విధంగా ప్రేమించాలని అదే మార్గంలో మేము కూడా మంథని నియోజకవర్గంలో ఉన్న అందరిని సమానంగా చూస్తామని ఆ ప్రభు చూపిన మార్గంలో నడుచుకుంటామని ఈ సందర్భంగా ఈస్టర్ శుభాకాంక్షలు క్రైస్తవులందరికీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్థానిక పాస్టర్ గౌరవాధ్యక్షులు ఎలిసా, ఎంసిపిఎఫ్ అధ్యక్షులు ఐతు డేవిడ్, ఐతు లూకా, సంఘ పెద్దలు, సంఘ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా - సురేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు నిర్వహించే ప్రజావాణి రద్దు

పెద్దపల్లి కలెక్టరేట్ లో సోమవారం (21.04.2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భూభారతి కొత్త ఆర్ఓఆర్ రెవిన్యూ చట్టం అమలు నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నందున, అధికారులంతా ఆ సదస్సులకు హాజరు కావలసిన ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు తెలిపారు.

## క్రీడాకారులకు చాకలి మల్లేశం ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ

శంకర్‌పల్లి : శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి సింగాపురం వార్డుకు చెందిన స్నేహ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులకు ఆదివారం చాకలి మల్లేశం దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం క్రికెట్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు తన వంతు సాయం ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు దశరథ్, మల్లేష్, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, సతీష్ కుమార్, సాయికుమార్, మహేందర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## కుప్పం టీడీపీ కార్యాలయంలో రక్తదాన శిబిరం

ాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టిన రోజున పురస్కరించుకొని కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని టీడీపీ కుప్పం ఇన్చార్జ్ మునిరత్నం, చంద్రబాబు నాయుడు వ్యక్తిగత కార్య దర్శి మనోహర్ ప్రారంభించారు. కుప్పం నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరై రక్తదానం చేశారు. కుప్పం మున్సిపల్ 12వ వార్డు టీడీపీ పార్టీ ఇంచార్జీ రవి రక్తదానం చేసినందుకు సర్టిఫికెట్ అందచేశారు. ఈ సందర్భంగా మునిరత్నం, మనోహర్ మాట్లాడుతూ.. టీడీపీ శ్రేణులు సేవా కార్యక్రమాల్లో అన్నివేళల ముందు ఉంటారని వారు పేర్కొన్నారు. ఆయన రాజకీయ ప్రాస్థనాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుప్పం మున్సిపల్ అధ్యక్షులు రాజు కుమార్, యూనిట్ ఇంచార్జ్ మణి, టీడీపీ నేతలు వెంకటేష్, కాణిపాకం వెంకటేష్, వేలు, నబి, అల్లా బగష్, ఇర్ఫాన్, నాగభూషణం, తిరుమగళ్, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

లోక రక్షకుడైన ఏసుక్రీస్తు పునరుత్థానం పొందిన పవిత్ర ఈస్టర్ దినోత్సవం సందర్భంగా ఆలేరు మండలం కొలనుపాకలోని చర్చిలో ఆలేరు ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్య క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ శిలువపై మరణించిన ఏసు పునరుత్థానం పొందిన ఈస్టర్ దినోత్సవం క్రైస్తవుల మత విశ్వాసంలో ఒక పవిత్ర పుణ్య దినంగా మారింది. నూతన ఆశయాలతో జీవితాన్ని కొనసాగించాలని అన్నారు.

## గుంటూరు నగరంలో రెచ్చిపోతున్నా మెడికల్ మాఫియా చిలకలూరిపేట పట్టణం, తూర్పుమాలపల్లి ఏరియాకు చెందిన (దళిత కుటుంబానికి చెందిన ) దార్ల జ్యోజియ అను నేను పాత్రికేయులకు తెలియజేయు విన్నపం.

) మెడికల్ మాఫియా, అంటే ఎక్కడో ఢిల్లీ, బాంబే బెంగళూరు లాంటి మహానగరాల్లోనే కాదు మన రాజధాని అమరావతి అనుకొని ఉన్నగుంటూరు, పల్నాడు జిల్లాలో కూడా వట వృక్షము ( మర్రి చెట్టు ) వేర్లు వలె పాతుకు పోయి ఉందనటానికి మా కుటుంబ సమస్య నిలువెత్తు సాక్ష్యం. నేను పెయింట్ పని చేసుకుంటూ జీవనం గడుపుచున్నాను. నా కుమారుడైన దార్ల వంశీ 2024, నవంబరు నెలలో ఇంటి దగ్గర క్రికెట్ ఆడుతుంటే కుడి మోకాలుకి దెబ్బ తగిలి ఫ్రాక్చర్ అయినది. చికిత్స నిమిత్తం మంగళగిరిలోని యన్.ఆర్.ఐ. హాస్పిటల్కు తీసుకువెళ్ళగా డా? వెంకటేశ్వరరెడ్డి చెకప్ చేసి, ఎన్ఆర్ఎఐ స్కాన్ తీయించినారు. సదరు స్కాను పరిశీలించి మోకాలుకు వెంటనే ఆపరేషన్ చేయాలని చెప్పి మేల్ జనరల్ వార్డు ఆర్థో నందు అడ్మిట్ చేసినారు.

## ఎం పి ఎల్ 2025 క్రికెట్ లీగ్ ప్రారంభించిన ప్రముఖ న్యాయవాది రాజేందర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో ఆదివారం రోజున ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ మరియు చామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మోటకొండూర్ ప్రీమియమ్ లిగ్ 2025 క్రికెట్ ను ప్రారంభించిన ప్రముఖ న్యాయవాది సామా రాజేందర్ రెడ్డి, చామల భానుచందర్ రెడ్డి, చామల ఉదయ్ చందర్ రెడ్డి.ఈ సందర్భంగా ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఎం డి, చామల ఫౌండేషన్ వ్యవస్థాపకులు చామలా భానుచందర్ రెడ్డి మాట్లాడుతూ యువత డ్రగ్స్ మరియు ఆన్లైన్ బెట్టింగ్స్ పాల్పడుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఉద్దేశ్యంతో మరియు శారీరకంగా మానసికంగా ఉండేందుకు ఈ క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు. 20 నుంచి 27 తేదీ వరకు ఆటలు కొనసాగుతాయని 22 టీములు ఈ ప్రీమియం లీగ్ పాల్గొంటున్నాయని తెలిపారు. స్నేహపూరితమైన వాతావరణంలో ఆటలు ఆడుకోవాలని అన్నారు. గెలుపు ఓటమిలో సహజమని తెలిపారు.ఈ కార్యక్రమంలో చామల సురేష్ రెడ్డి,కర్రె ప్రవీణ్, గోగికార్ సంపత్, బచ్చ ప్రదీప్,షీలా మహేష్, బీమార్జున్, బాల్దా మనోజ్, బొజ్జ అవినాశ్, క్రీడాకారుల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి వర్యులు జన్మదిన వేడుకలు

నార్పల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నవ్యాంధ్ర సృష్టికర్త అభివృధి ప్రదాత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి అదినేత కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మండల వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జనటదిన వేడుకల్లో పాల్గొన్నారు.

## ప్రభువు ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికి ఉండాలి అని కోరుకున్న ప్రత్తిపాటి.పవిత్రదినమైన ఈస్టర్ నాడే చంద్రబాబు పుట్టినరోజు రావడం శుభకరం...ప్రత్తిపాటి

ప్రభువు ఆశీస్సులు, కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, చంద్రబాబు పుట్టిన రోజు నాడే ఈస్టర్ పండుగ రావడం శుభకరమని, ఈ శుభదినాన్ని ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఈస్టర్ పండుగ సందర్భంగా పట్టణంలోని శాంతినిలయంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ప్రత్తిపాటి పాల్గొని దైవజనుల ఆశీర్వాదం తీసుకున్నారు. పవిత్రదినమైన ఈస్టర్ నాడు, రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి జన్మదినం జరగడం ఎంతో సంతోషంగా ఉందన్న ప్రత్తిపాటి, సకల జనుల హితం, సంతోషం కోసం పాటుపడే నాయకుడు చంద్రబాబునాయుడికి క్రైస్తవ సమాజం ఎల్లవేళలా అండగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా పాస్టర్ నందమూరి క్రిస్టోఫర్ చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయనపేరిట ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, ఇనగంటి జగదీష్, కొండా వీరయ్య, వీర రెడ్డి, పిల్లి కోటి తదితరులున్నారు.

# భక్తులందరికీ శుభోదయం స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో గిరి ప్రదక్షణ



:యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో స్వామివారి శ్రావణ నక్షత్రం శుభ సందర్భంగా తేదీ 22-04-2025 మంగళవారం రోజు స్వామి వారి గిరిప్రదక్షిణ కార్యక్రమం కలదు. కావున భక్తులందరూ మంగళవారం రోజున ఉదయం 6.15 నిమిషాలకు స్వామివారి పాదాల వద్దకు సాంప్రదాయ దుస్తులతో రాగలరు.

## : విధులకు డుమ్మా కొట్టిన ఉద్యోగుల పై కలెక్టర్ కు ఫిర్యాదు... సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీపీ ఆర్. రామాంజినమ్మ...

): మండలం పరిధిలోనే శభాష్ పురం గ్రామ సచివాలయంలో విధులకు డుమ్మా కొట్టిన ఉద్యోగులపై చర్యలు తీసుకునే విధంగా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని ఎంపీపీ ఆర్ రామాంజనమ్మ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం శభాష్ పురం సచివాలయాన్ని ఎంపీపీ ఆర్. రామాంజనేయమ్మ తనిఖీ చేశారు .అయితే పలువురు సచివాలయ ఉద్యోగులు జి. లక్ష్మి (వి ఆర్ ఓ) శివ నాయక్ (డిజిటల్ అసిస్టెంట్), రాజ్ పవన్ కుమార్ ( వెల్ఫేర్ అసిస్టెంట్) వర్షిని (మహిళా పోలీస్) లు ఎలాంటి సెలవు పెట్టకుండా విధులకు డుమ్మా కొట్టడంతో వారిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించవలసిన అధికారులు విధులకు హాజరు కాకపోవడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఈ విషయంపై మండల స్థాయి అధికారులకు తెలియజేసినప్పటికీ వారు ఏమాత్రం పట్టించుకోవడంలేదని, అందువల్ల ఈ విషయంపై స్వయంగా జిల్లా కలెక్టర్లను కలిసి వారిపై చర్యలు తీసుకునే విధంగా ఫిర్యాదు చేస్తానని ఎంపీపీ ఆర్. రామాంజనేయ తెలిపారు. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి రోజు గ్రామసభ జరపకుండా సచివాలయనకి తాళాలు కూడా వేసినట్లు ఎంపీపీ ఆర్. రామాంజనమ్మ తెలిపారు

## రాంపల్లి లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ పై విద్యార్థులు ర్యాలీ...

మండలం పరిధిలోనే రాంపల్లి గ్రామంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ పై విద్యార్థులు ర్యాలీ చేశారు. ఈ ర్యాలీని సర్పంచ్ మనేంద్ర, టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు ,విద్యార్థులు , స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ పై ప్రతిజ్ఞ లు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పులి రాజు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈరోజు గ్రామంలో ఉండే ఎలక్ట్రికల్ వేస్ట్ మెటీరియల్ ను సేకరణ చేసి వాటిని కాల్చడం జరిగిందన్నారు. అలాగే పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ రాజేశ్వరి ,ఇంజనీరింగ్ అసిస్టెంట్ సునీల్, హెల్త్ అసిస్టెంట్ రోజా, టిడిపి నాయకులు శ్రీనివాసులు, హేమాద్రి, ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# బీసీలకు సముచిత స్థానం కల్పించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు

గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ గా వడ్డెర సామాజిక వర్గానికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత తురక వీరస్వామి గారిని నియమించటం ఎంతో సంతోషకరమైన విషయంగా భావిస్తూ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కేసిన శంకర్రావు గారి ఆదేశాల మేరకు పిడుగురాళ్ల పట్టణ టిడిపి కార్యాలయంలో, బీసీ సంక్షేమ సంఘం గురజాల నియోజకవర్గం అధ్యక్షుడు కొక్కరకొండలు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది . గురజాల నియోజకవర్గం లో బీసీల అభివృద్ధి కోసం అనునిత్యం కృషి చేస్తూ వెనుకబడిన వర్గాలకు అండగా నిలిచి,బీసీ నాయకత్వాన్ని ముందుండి నడిపిస్తున్న గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు,ఈ సమావేశంలో బీసీ కళామండలి రాష్ట్ర కన్వీనర్ ముప్పన వెంకటేశ్వర్లు, పిడుగురాళ్ల పట్టణ అధ్యక్షుడు యడవల్లి కొండల గౌడ్, ఖాసీం సైదా, ఎరగాని వెంకట్, దాసరి నాగరాజు, నలబోతుల గాలయ్య, మల్లరవి, దగ్గు నాగేశ్వరరావు, జనతా గ్యారేజ్ సైదా, వల్లెపు రామకృష్ణ, దేవళ్ల దుర్గారావు, జమ్మిశెట్టి రామకృష్ణ, వాయిరి ప్రసాదు, నడికుడి వెంకటేశ్వరరావు, సలీం, కుంచపుశ్రీను, నారబోయిన నరసింహారావులు, పాల్గొన్నారు,

## తహసీల్దార్ ను సత్కరించిన టీడీపీ నేతలు

: మండల తహసీల్దార్ కార్యాలయంలో కొత్తగా నియమితులై బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ మేరీ కనకంను శనివారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలందించి శాలువా కప్పి సత్కరించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజాకాంక్షలకు అనుగుణంగా కార్యాలయ సిబ్బంది సేవలు అందించేలా ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని టీడీపీ నేతలు తహసీల్దార్ కు ఈ సందర్భంగా విన్నవించారు. ప్రజలకు సంక్షేమం, విద్య ,వైద్యంతో పాటు రైతన్నలకు మెరుగైన

## ఈ ఏడాదిలోనే ఉప ఎన్నికలు.. సిద్ధంగా ఉండండి: కెటిఆర్



హైదరాబాద్: కాంగ్రెస్‌కు ఇచ్చిన అవకాశం తినే కంచంలో మన్ను పోసుకున్నట్లయిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ నేత వనం శ్రీరామ్ రెడ్డి బిఆర్ఎస్‌లో చేరారు. శ్రీరామ్ రెడ్డికి.. కెటిఆర్ కండువా కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. రేవంత్ మాటలన్నీ బోగస్.. 6 గ్యారెంటీల్లో ఒక్కటి కూడా పూర్తి చేయలేదని అన్నారు. బస్సుల్లో ఆడవాళ్లు కొట్టుకొనే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పూర్తిగా క్షీణించిందని తెలిపారు. ఎఫ్‌టిఎల్‌లో ఉన్న కాంగ్రెస్ నేతలను హైడ్రా ముట్టుకోదని అన్నారు. గత ఎన్నికల్లో ఓటమితో బిఆర్ఎస్ కంటే ప్రజలకే ఎక్కువ నష్టం జరిగిందని.. కెసిఆర్ మరోసారి సిఎం కావడం చారిత్రక అవసరమని పేర్కొన్నారు. రెండు జాతీయ పార్టీలు తెలంగాణకు శత్రువులే అని.. ఈ ఏడాదిలో ఉప ఎన్నికలు వస్తాయని.. అందుకు అందరు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## కుంభమేళాను యోగిప్రభుత్వం రాజకీయం చేయాలనుకుంది



లక్నో : కుంభమేళాను మతపరమైన కార్యక్రమంగా కాకుండా రాజకీయ కార్యక్రమంగా మార్చారని యుపి ముఖ్యమంత్రి యోగిపై సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ మండిపడ్డారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కుంభమేళాను యోగి ప్రభుత్వం రాజకీయ కుంభమేళాగా మార్చాలనుకుందని అన్నారు. తదుపరి ప్రధానిగా తనను ప్రకటించుకునేందుకు యోగి ఆదిత్యనాథ్ ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని యోచిస్తోందని దుయ్యబట్టారు. యోగి పేరును తదుపరి ప్రధానిగా ప్రకటించాలనేది వారి ప్రణాళిక అని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను బిజెపి విస్మరిస్తోందని శనివారం విమర్శించిన సంగతి తెలిసిందే. ఈ ప్ర భుత్వానికి పకోడా, భగోడా (పరారైన వ్యక్తి) రెండు విజయాలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఎవరైనా ఉద్యోగం కోరుకుంటే పకోడాలు తయారు చేయాలని సూచిస్తారని అన్నారు. దేశం నుండి నగదు దోచుకుని విదేశాలకు పారిపోయిన వ్యక్తుల గురించి వారికి బాగా తెలుసునని అన్నారు. మత ఘర్షణలు సృష్టించేందుకు వక్ఫ్ చట్టాన్ని ఆమోదించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడ అల్లర్లు జరిగినా వాటి వెనుక బిజెపి ఉంటుందని అన్నారు. అది యోగి సైన్యమని, యుపిని నాశనం చేసేందుకు యత్నిస్తోందని మండిపడ్డారు.

## ప్రధాని పర్యటన రోజున విజయవాడ బైపాస్ పై రాకపోకలు



అమరావతి : మే 2 న ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా. రాజధాని ప్రాంతం మీదుగా వెళుతున్న విజయవాడ బైపాస్‌లో కొంత దూరం రాకపోకలకు అధికారులు అనుమతించనున్నారు. గొల్లపూడి నుంచి కాజ వరకు నిర్మిస్తున్న విజయవాడ బైపాస్ నాలుగో ప్యాకేజీలో ఇరువైపులా వాహనాలు వచ్చి వెళ్లేందుకు అవకాశం కల్పించనున్నారు. ఈ మేరకు ఎన్‌హెచ్ఏఐ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాని సభకు ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు తదితర జిల్లాల నుంచి వచ్చే బస్సులు, ఇతర వాహనాలు విజయవాడ–హైదరాబాద్ హైవేలో గొల్లపూడి వద్ద నుంచి కృష్ణా నదిపై నిర్మించిన కొత్త వంతెన మీదుగా వచ్చి వెంకటపాలెం, సీడ్ యాక్సెస్ రోడ్ వంతెన దాటాక సర్వీస్ రోడ్డు మీదుగా సీడ్ యాక్సెస్ రోడ్డులోకి వెళతాయి. సభ అయ్యాక అదే మార్గంలో తిరుగు ప్రయాణమవుతాయి. కృష్ణా నదిపై మూడేసి వరుస రహదారులతో రెండు వంతెనలు నిర్మించగా.. ఇందులో ఒకటి సిద్ధమైంది. ఇక గుంటూరు వైపు నుంచి వచ్చే బస్సులు, వాహనాలను కాజ సమీపంలో విజయవాడ బైపాస్ మీదుగా హాయ్ ల్యాండ్ రోడ్, రైల్వే లైన్ దాటాక నిడమర్రు రోడ్ వరకు అనుమతిస్తారు. అక్కడి నుంచి నిడమర్రు మీదుగా ప్రధాని సభవైపు వాహనాలు వెళతాయి. పెద్దఎత్తున ప్రజలు ఈ సభకు హాజరుకానుండటం, అధిక సంఖ్యలో వాహనాల రాకపోకలు ఉండనున్న నేపథ్యంలో విజయవాడ బైపాస్‌లో ఇరువైపులా కొంత భాగం వరకు ఆ ఒక్కరోజు మాత్రమే వాహనాలను అనుమతించనున్నామని ఎన్‌హెచ్ఏఐ అధికారులు తెలిపారు.

## విద్వేష నేరాల బాధితులకు ఒకే రీతిలో నష్టపరిహారం

### 23న విచారించనున్న సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ : విద్వేష నేరాలు, అల్లరి మూకల హత్యాకాండలో బాధితులకు నష్టపరిహారాన్ని మంజూరు చేయడంలో ఏకరూపత (యూనిఫార్మిటీ) వుండాలని కోరుతున్న పిటిషన్‌పై ఈ నెల 23న సుప్రీంకోకర్టు విచారణ జరపనుంది. ఇండియన్ ముస్లిం ఫర్ ప్రొగ్రెస్ అండ్ రిఫార్మ్స్ (ఐఎంపిఎఆర్) దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై తమ స్పందనలు తెలియచేయాల్సిందిగా కేంద్రం, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను సుప్రీంకోర్టు 2023 ఏప్రిల్‌లోనే కోరింది. తెహసిన్ పూనావాలా కేసులో 2018లో తాము ఇచ్చిన ఆదేశాల మేరకు, మూక దాడుల బాధిత కుటుంబాలకు సహాయం అందించడానికి ఒక పథకాన్ని రూపొందించేందుకు తీసుకున్న చర్యలను తెలియచేయాల్సిందిగా కేంద్ర, రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతాలను కోరింది.ఈ అంశంపై జస్టిస్ బి.ఆర్.గవారు, జస్టిస్ అగస్టిన్ జార్జి లతో కూడిన బెంచ్ విచారణ జరపనుంది. 2018 తీర్పుకు అనుగుణంగా కొన్ని రాష్ట్రాలు పథకాలు రూపొందించాయని పిటిషనర్ తరపు న్యాయవాది 2023 ఏప్రిల్‌లో జరిగిన విచారణ సందర్భంగా చెప్పారు. కానీ వాటిలో ఏకరూపత లేదని చెప్పారు. ఇంకా చాలా రాష్ట్రాలు అయితే అటువంటి పథకాలే రూపొందించలేదన్నారు. అయితే విద్వేష నేరాలు, మూక దాడుల్లో బాధితులకు వివిధ రాష్ట్రాలు ప్రస్తుతం మంజూరు చేస్తున్న ఎక్స్‌గ్రేషియా మొత్తాలు రాజ్యాంగంలోని 14, 15, 21 అధికరణ నిబంధలనకు విరుద్ధంగా వున్నాయని పిటిషన్ పేర్కొంది. అందువల్ల బాధితులకు నష్టపరిహారాలను అందచేసే విషయంలో అన్ని చోట్లా ఒకే తీరున వ్యవహరించాలని, ఆ మేరకు ఆదేశాలు జారీ చేయాలని కోర్టును కోరారు. నష్టపరిహారం ఇచ్చే విషయంలో కొన్ని రాష్ట్రాలు వివక్షాపూరితంగా, ఏకపక్షంగా వ్యవహరిస్తున్నాయని పిటిషన్ పేర్కొంది. బాధితుల మతం ప్రాతిపదికగా ఈ నష్టపరిహారం నిర్ణయం ఇస్తున్నట్లు ప్రస్తుత ధోరణి కనిపిస్తోందని పిటిషన్ పేర్కొంది. మెజారిటీ మతాలకు చెందిన బాధితులు వుంటే చాలా పెద్ద మొత్తంలో నష్టపరిహారం అందుతోందని, అదే సమయంలో మైనారిటీ మతాలకు చెందిన బాధితులు వుంటే అరకొర పరిహారం అందుతోందని పిటిషనర్ పేర్కొన్నారు.

# వినోదం.. విజ్ఞానం..



వేసవి సెలవులు మళ్లీ వచ్చాయి. దాదాపు రెండు మూడు దశాబ్దాల క్రితం అయితే, ఎంత గొప్పగానో వుండేవి. వేసవి సెలవుల కోసం పిల్లలు, పెద్దలూ వేయి కళ్లతో ఎదురుచూసేవారు. గ్రామాల్లో వుండేవారు పట్టణాలకు, పట్టణాల్లో వుండేవారు గ్రామాల్లోని అమ్మమ్మ, నాయనమ్మల ఇళ్లకు వెళ్లేందుకు ఎంతో ఉత్సుకతతో వుండేవారు. వేసవి సెలవులు పిల్లలకు ఆహ్లాదకర సమయం. వేడి గాలులు వీస్తున్నా, స్నేహితులతో ఆడుకోవడం, కొత్త ప్రదేశాలు చూడటం, కొత్తకొత్త ఆహార పదార్థాలను రుచి చూడటం మహా సరదాగా వుంటుంది. వేసవి సెలవులు పిల్లలకు అతి పెద్ద ఆటవిడుపుగా, మనోల్లాస వేదికలుగా వుంటాయి. కాలంతో పాటు జీవన విధానంలోను, బాల్యంలోనూ అనేక మార్పులొచ్చాయి. నేటి తరానికి ఆధునిక వేసవి మొక్కుబడిగా మారింది. కొందరు విద్యార్థులకైతే, మామూలు రోజులకూ వేసవి సెలవులకు పెద్ద తేడా కనిపించదు. అయితే ఈ సెలవులను కేవలం వినోదం కోసమే కాకుండా, వారిలో విజ్ఞాన తృష్ణను పెంచేలా ప్రణాళికలు వేయడం తల్లిదండ్రుల బాధ్యత. వారి స్తోమతకు తగిన విధంగా మార్గదర్శనం చేయడం ఉపాధ్యాయుల వంతు. 'విద్య అనేది జీవితానికి సన్నాహం కాదు, విద్య అంటే జీవితమే' అంటాడు జాన్ డ్యూయీ అనే విద్యావేత్త. నేర్చుకోవడం నిరంతర ప్రక్రియ. వేసవి సెలవుల్లో పొందే అనుభవాలు, గడించే విజ్ఞానం కూడా విద్యలో భాగమే. ఈ విషయాన్ని ఇప్పటి కార్పొరేట్ చదువులు మరుగుపరుస్తున్నాయి. చాలామంది తల్లిదండ్రులు వేసవి సెలవుల్లో పిల్లలను వివిధ కోచింగ్ సెంటర్లకు తరిమేస్తుంటారు. కేవలం పరీక్షలు, ర్యాంకుల కోణంలో కాకుండా, నిజమైన లోకజ్ఞానం కూడా అవసరమే. పిల్లల ఆసక్తి మేరకు సైన్స్ మ్యూజియంలు, ప్లానిటోరియంలకు తీసుకెళ్లడం, చారిత్రక ప్రదేశాలను చూపడం గొప్ప అనుభవం, విజ్ఞానదాయం కూడా. సమకాలీన అంశాలపై పట్టు సాధించేందుకు పుస్తకం, దినపత్రికల పఠనం, గ్రంథాలయాలకు వెళ్లడం ఎంతగానో దోహదపడతాయి. మొబైల్ ఫోన్లకు అలవాటు పడిన పిల్లలు ఇతర పుస్తకాలు చదవడం ఎప్పుడో మర్చిపోయారు. నాలుగు గోడల మధ్య పాఠ్యాంశాలను వల్లెవేసే పిల్లలకు పుస్తక పఠనం అలవాటు చేస్తే%ొ% ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవడంతో పాటు%ొ% భాష, భావాల వెల్లడిలో సృజనకారులుగా తయారవుతారు. కంప్యూటర్ విద్యకు అలవాటు పడిన పిల్లలు అందమైన చేతిరాతను కూడా మర్చిపోతున్నారు. గతంలో సెలవుల్లో స్నేహితులకు రంగురంగుల కాగితాలపై నిండుగా, అందమైన అక్షరాలతో ఉత్తరాలు రాసే అలవాటుండేది. ఇప్పుడా అలవాటు పూర్తిగా కనుమరుగైపోయింది. మనిషికైనా, సమాజానికైనా మార్పు, ఆధునిక జీవన విధానం అవసరమే. అయితే, అది భవిష్యత్‌ను అంధకారం చేసేదిగా వుండకూడదు. తాము చదవలేని చదువులు, తాము చేయలేని ఉద్యోగాలు తమ పిల్లల ద్వారా సాధించుకోవాలనుకునే తల్లిదండ్రుల కలలు, విద్యను వ్యాపారంగా మార్చేసిన కార్పొరేట్ విద్యాసంస్థలు, వీటికి కొమ్ముగాస్తున్న ప్రభుత్వాలు%ొ% అన్నీ కలిసి పిల్లల అందమైన భవితను చిదిమేస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. లేలేత సూర్యకిరణాలు ముఖం మీద పడుతుంటే కళ్లు నులుముకుంటూ నిద్రలేచే బాల్యం ఎప్పుడో కనుమరుగైంది. తెల్లవారకముందే మోయలేనంత పుస్తకాల సంచులను భుజానేసుకుని పరుగులెత్తే బాల్యమే ఇప్పుడు మనకు దర్శనమిస్తుంది. 'పిల్లల మనసు ఒక తెల్లకాగితం లాంటిది. మనం దానిపై మంచి విషయాలు రాయాలి' అంటారు రవీంద్రనాథ్ టాగోర్. పిల్లల మనసులను సృజనాత్మకంగా వికసింపజేయడానికి వేసవి సెలవులు చక్కని అవకాశం. విజ్ఞానాన్ని, నైపుణ్యాలను అలవర్చుకునే అవకాశాన్ని కల్పించడం తల్లిదండ్రుల బాధ్యత. మంచి పుస్తకాలు చదివే అలవాటును, ప్రకృతితో మమేకం కావడాన్ని పిల్లలకు నేర్పించాలి. తద్వారా పర్యావరణ స్పృహ అలవడుతుంది. అదే సమయంలో సాంకేతిక విజ్ఞానాన్నీ నేర్చుకోవాలి. అది పిల్లల విజ్ఞానాన్ని, భాషా నైపుణ్యాన్ని మరింత విస్తృతం చేస్తుంది. సంగీతం, నృత్యం, చిత్రలేఖనం వంటి కళలతో పాటు క్రీడలు మానసిక వికాసాన్నిస్తాయి. పిల్లలు పాఠ్యాంశాల ఒత్తిడిని పక్కన పెట్టి, ఈ వేసవి సెలవులను వినోదాత్మకంగా, విజ్ఞానదాయకంగా గడపాలి.

# కృత్రిమ మేధ అద్భుతమా, అనర్థమా?



కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఎఐ) అనే పదం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా చర్చింపబడుతూ విశ్వవ్యాప్త అంశంగా మారింది. ఫోన్‌ని ముఖగుర్తింపుతో అన్‌లాక్ చేసిన క్షణం నుండి ఇష్టమైన వివిధ రకాల స్ట్రీమింగ్ సర్వీసెస్‌పై వ్యక్తిగతమైన సిఫార్సులను చేసే వరకు కృత్రిమ మేధస్సు నిశ్శబ్దంగా తెరవెనుక పనిచేస్తుంది. ఇది మానవ మేధస్సును అనుకరించే, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం కలిగిన సాంకేతిక వ్యవస్థ. కృత్రిమ మేధస్సు మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, ప్రాక్టికల్ ఆటోమేషన్ వంటి వివిధ సాంకేతిక విభాగాలను కలిగి ఉంటుంది. కృత్రిమ మేధస్సు అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చింది. అయితే, మానవ ప్రగతికి దీని ప్రయోజనాలు చాలానే ఉన్నప్పటికీ, దీనిని దుర్వినియోగపరచడం వల్ల మానవ మనుగడకి చాలా అనర్థాలే ఉన్నాయనేది చాలామంది విశ్లేషకుల వాదన. అందుకే, కృత్రిమ మేధస్సు అద్భుతమా లేదా అనర్థమా అనే ప్రశ్నపై సమగ్రంగా చర్చించుకోవడం అవసరం. అద్భుతమైన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచాన్ని అబ్బురపరుస్తూ మానవ సమాజాన్ని శాసిస్తున్న కృత్రిమ మేధస్సు వివిధ రంగాలలో సాంకేతిక విప్లవాన్ని తీసుకువచ్చి అనేక ప్రయోజనాలను సమాజానికి చేకూరుస్తుంది. ఎఐ ద్వారా పరిశ్రమల్లో మానవీయ జోక్యం లేకుండానే పనులు జరిగిపోతున్నాయి.తయారీ, లాజిస్టిక్స్, డేటా ఎనలిసిస్ వంటి రంగాల్లో ఆటోమేషన్ వేగాన్ని పెంచుతోంది. సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రంగాల్లో చిప్ డిజైన్, ప్రోగ్రామింగ్ సిస్టమ్స్‌ను మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది. ఎఐ ఆధారిత రోగ నిర్ధారణ వ్యవస్థలు (ఎఐ డయాగ్నోస్టిక్స్) అధిక నాణ్యతతో, తక్కువ సమయంలో వ్యాధులను గుర్తిస్తున్నాయి. కృత్రిమ అవయవాలు (ఆర్టిఫీషియల్ ఆర్గాన్స్) అభివృద్ధి అవుతున్నాయి. స్మార్ట్ వైద్యసహాయ సిస్టమ్స్, రోబోటిక్ సర్జరీలు, ఎఐ -ఆధారిత డ్రగ్ డిస్కవరీ వల్ల చికిత్స మరింత ప్రభావవంతంగా మారింది. ఎఐ ఆధారిత వ్యక్తిగతీకరించిన విద్యా విధానాలు (పెర్సనలైజ్డ్ లెర్నింగ్) విద్యార్థుల విద్యను మెరుగుపరుస్తున్నాయి. బహుభాషా అనువాద సాధనాలు (లాంగ్వేజ్ ట్రాన్స్‌లేషన్ టూల్స్) విద్యను అందరికీ సులభతరం చేస్తున్నాయి. వర్చువల్ టీచర్లు, చాట్‌బాట్ లెర్నింగ్ అసిస్టెంట్లు విద్యార్థులకు సహాయంగా ఉంటున్నాయి. ఎఐ ఆధారిత మార్కెట్ విశ్లేషణలు వ్యాపార నిర్ణయాలను మెరుగుపరుస్తున్నాయి. ఫ్రాడ్ డిటెక్షన్ ద్వారా బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగంలో మోసాలను తగ్గిస్తోంది. కస్టమర్ సపోర్ట్‌లో చాట్‌బాట్లు, వాయిస్ అసిస్టెంట్లు మెరుగైన సేవలను అందిస్తున్నాయి. ఎఐ ఆధారిత స్వయంచాలక వాహనాలు (అటానమస్ వెహికల్స్) రవాణా వ్యవస్థను మెరుగుపరుస్తున్నాయి. డెలివరీ డ్రోన్లు, ఆటోమేటెడ్ లాజిస్టిక్స్ ద్వారా సరుకు రవాణా వేగవంతంగా మారింది. స్మార్ట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గుతున్నాయి. రహదారి భద్రత పెంపు తదితర రంగాల్లో ఎఐ సహకరిస్తోంది. గేమింగ్, కంటెంట్ సజెస్టషన్ సిస్టమ్స్ వంటి వేదికల్లో ఎఐ వినియోగం విపరీతంగా పెరిగింది. ప్రస్తుత సమయంలో అత్యంత ఆధునిక సాంకేతిక విలువలతో, వ్యయంతో నిర్మిస్తున్న భారీ సినిమాలలో కృత్రిమ మేధస్సును విరివిగా వాడుతున్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో కృత్రిమ మేధస్సు అనేది ఒక కీలకమైన సాంకేతిక పరిజ్ఞానంగా మారింది. ఇది మన దైనందిన జీవితాన్ని సులభతరం చేయడంలో, పరిశ్రమల వృద్ధిలో, ఆరోగ్య సంరక్షణ, విద్య, రవాణా మొదలైన అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. అయితే, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ సాంకేతికతను దుర్వినియోగం చేయడం వలన కొన్ని అనర్థాలను కూడా మానవ సమాజం ఎదుర్కొనవలసి వస్తుంది. ఎఐ వల్ల మానవులకు పని అవకాశాలు తగ్గిపోతున్నాయి. ఆటోమేషన్ వల్ల అనేక ఉద్యోగాలు క్రమంగా అంతరించిపోతున్నాయి. ముఖ్యంగా కస్టమర్ సపోర్ట్, మాన్యుఫ్యాక్చరింగ్, డ్రైవింగ్ రంగాల్లో పని చేస్తున్నవారికి ఇది ముప్పుగా మారింది. ఎఐ ఆధారిత సర్వైలెన్స్ సిస్టమ్స్ వ్యక్తిగత గోప్యతను ప్రమాదంలో పడేస్తున్నాయి. డీప్‌ఫేక్ టెక్నాలజీ ద్వారా తప్పుడు వీడియోలు, ఫేక్ న్యూస్ సృష్టించడం సాధ్యమవుతోంది. హ్యాకింగ్, సైబర్ మోసాలకు ఎఐ వాడబడే అవకాశముంది. ఎఐ అనేక రంగాల్లో పూర్తిగా ఆధిపత్యం చెలాయిస్తే, మానవ నియంత్రణ తగ్గిపోతుంది. ఎఐ ఆధారిత ఆయుధ వ్యవస్థలు (అటానమస్ వెపన్స్) భవిష్యత్తులో మానవాళికి ముప్పుగా మారవచ్చు. ఎఐ తీసుకునే నిర్ణయాలు ఎల్లప్పుడూ నైతికంగా సరైనవిగా ఉండవు. ఎఐ డేటాను తప్పుగా ఉపయోగించుకుంటే, అన్యాయ నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఎఐ ఆధారిత నియామక ప్రక్రియల్లో (హై రింగ్ సిస్టమ్స్) వివక్షత కనిపించవచ్చు. మనుషులు ప్రతి చిన్న విషయానికి కృత్రిమ మేధస్సుపై ఆధారపడుతూ ఉంటే తమ ఆలోచన శక్తిని క్రమక్రమంగా కోల్పోతారు. తద్వారా మనుషుల్లోని అద్భుతమైన సృజనాత్మక శక్తి క్రమక్రమంగా అంతరించిపోయే ప్రమాదం ఉంది. ఎఐ ఆధారిత రోబోట్లు, వర్చువల్ అసిస్టెంట్స్ వల్ల మానవ సంబంధాలు దెబ్బతిని మనిషి ఒంటరిగా మిగిలిపోయి తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొనే ప్రమాదం ఉంది. ఏఐ ఆధారిత ఆయుధ వ్యవస్థలు, మోసపూరిత టెక్నాలజీ మానవ సమాజానికి ముప్పుగా మారవచ్చు. కృత్రిమ మేధస్సు అనేది మనిషి సృజించిన ఒక గొప్ప సాంకేతిక అద్భుతం. కృత్రిమ మేధస్సు అద్భుతమా లేదా అనర్థమా అనేది దాని ఉపయోగం, ప్రయోజనాలు, పరిమితులను మనం ఎలా నిర్వహిస్తామనే దానిపై ఆధారపడి ఉంటుంది. దీనిని సరైన మార్గంలో ఉపయోగించుకుంటే, మానవుని జీవన ప్రమాణాలను మెరుగుపరిచే అద్భుత సాధనంగా మారుతుంది. కానీ, ఈ ఎఐను ఉపయోగించడంలో నిర్దిష్టమైన నియంత్రణ లేకపోయినా, నైతిక మార్గదర్శక సూత్రాలను పాటించకపోయినా, చట్టపరమైన వ్యవస్థల ఆధీనంలో లేకపోయినా, సాంకేతిక అద్భుతంగా కొనియాడబడుతున్న ఈ కృత్రిమ మేధస్సు మానవ సమాజానికి ప్రమాదకరమైన అనర్థంగా మారే అవకాశం పుష్కలంగా ఉంది. అందువల్ల, ఈ సాంకేతిక అద్భుతాన్ని అభివృద్ధి పరిచే దశలోనే సరైన నైతిక మార్గదర్శకాలను అనుసరించేలా, మానవ నియంత్రణ విధానాలను పాటించేలా, చట్టాల పరిమితులకు లోబడి పని చేసేలా దాని సాంకేతిక వ్యవస్థను సృజించాలి. సరైన నిబంధనలను, నైతిక మార్గదర్శక సూత్రాలను, మానవత్వ విలువలను, చట్టపరమైన పరిమితులను పాటిస్తే కృత్రిమ మేధస్సు నిజంగా ఓ అద్భుతమే. పాటించకపోతే సమాజానికి ఓ అనర్థమే.

# ఆదాయం గోరంత.. వ్యయం కొండంత



నిత్యావసరాల ధరలు నింగిని తాకుతుండడంతో సామాన్య ప్రజల జీవన పరిస్థితులు తారుమారవుతున్నాయి. మోడీ ప్రభుత్వ పాలనలో వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్, ఇతర నిత్యావసరాలు ధరలు ఒకదానితో ఒకటి పోటీపడుతున్నాయి. దీంతో సామాన్యుల జేబులకు చిల్లులుపడుతున్నాయి. దేశంలో వేతనాల అంతరం పెరుగుతోంది. అధికార రంగాలు జీతాల పెంపుదలతో రాణిస్తుండగా, సామాన్య కార్మికుడి జీతాలుమాత్రం ఎక్కడ వేసిన గొంగళి అన్నచందంగా ఉంటోంది. గత దశాబ్దకాలంలో సాధారణ జీతాలు పొందే కార్మికులు కానీ, స్వయం ఉపాధి పొందే వ్యక్తులు కానీ సగటు వాస్తవ ఆదాయాలు స్తబ్దుగా లేదా తగ్గుదలలో ఉండడం గమనార్హం. తక్కువ ఆదాయంతో జీవనం సాగిస్తున్న సాధారణ కార్మికులు తమ ఆదాయంలో కంటితుడుపు పెరుగుదలను మాత్రమే చూశారు. ఇది పాలకులకు, పాలింపబడేవారికి మధ్య పెరుగుతున్న అగాధాన్ని స్పష్టంగా గుర్తు చేస్తోంది. ఇది నాణ్యమైన ఉపాధి కోసం ఆరాటం, పోరాటం సాగించే పరిస్థితికి ఆందోళనకరమైన సంకేతం. ఈ పరిస్థితుల్లో పార్లమెంట్ సభ్యుల జీతాలు, భత్యాలు ఇప్పుడు 2018 ఏప్రిల్ తరువాత మొదటిసారిగా సవరణకు నోచుకోవడం చర్చనీయాంశం అవుతోంది. ఎంపిలకు ఇదివరకు రూ. 1 లక్ష ఇస్తుండగా, ఇప్పుడు నెలకు రూ. 1.24 లక్షలు ఇస్తారు. అలాగే వారి రోజువారీ భత్యం రూ. 2000 నుండి రూ. 2500కు పెరిగింది. మాజీ ఎంపిలకు పెన్షన్ రూ.25,000 నుంచి రూ.31,000 కు పెరిగింది. ఐదేళ్లు దాటి సేవ చేసినందుకు సంవత్సరానికి అదనంగా రూ. 2500 లభిస్తాయి. ఆదాయం పన్ను చట్టం ప్రకారం వ్యయ ద్రవ్యోల్బణ సూచిక ఆధారంగా ఈ పెంపు జరిగినట్టు పార్లమెంట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ తన నోటిఫికేషన్‌లో వివరించింది. ఇక రెగ్యులర్ జీత కార్మికుల పరిస్థితిని పరిశీలిస్తే సగటు నెలవారీ వాస్తవ ఆదాయాలు ఏటా 1.2 శాతం వంతున తగ్గాయని ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ 2024 వెల్లడించింది. 2012లో రూ. 12,100 వరకు ఉండగా, 2019 నాటికి రూ. 11,155 వరకు తగ్గింది. అలాగే 2022 నాటికి 0.7 శాతం వరకు తగ్గి, రూ. 10,925కు చేరుకుంది. ఇక స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తుల సగటు వాస్తవ ఆదాయాలు ఏటా 0.8 శాతం తగ్గాయి. 2019లో రూ. 7017 వరకు ఉండగా, 2022 లో రూ.6843 వరకు తగ్గడం గమనార్హం. క్యాజువల్ కార్మికుల సగటు నెలవారీ వాస్తవ ఆదాయాలు పరిశీలించగా, వార్షికంగా 2.4 శాతం పెరిగింది. 2012లో రూ. 3701 నుండి 2019లో రూ. 4364కి పెరిగింది. మళ్లీ వార్షికంగా 2.6 శాతం పెరిగి, 2022లో రూ. 4712కు చేరింది. కార్మికుల వాస్తవ ఆదాయాలు లేదా వేతనాల్లో నిరంతరం పెరుగుదల ఉంటే ఆర్థిక వ్యవస్థకు సానుకూల సంకేతంగా, మెరుగైన నాణ్యతగల ఉపాధి సృష్టికి సూచికగా పేర్కొనవచ్చు. కానీ దేశంలో సాధారణ కార్మికులకు వాస్తవ వేతనాల్లో స్వల్పపెరుగుదల మాత్రమే ఉంటోంది. సాధారణ జీతం పొందే కార్మికులు, స్వయం ఉపాధి పొందే వారి వాస్తవ ఆదాయాలు పెరగకపోగా, తగ్గుతున్నాయని నివేదిక వెల్లడించింది. 2000 2022 మధ్య ఉపాధి కల్పన నాణ్యత పేలవంగా ఉందని సూచిస్తున్నట్టు నివేదిక పేర్కొంది. రూ. 5000 వరకు నెలవారీ వేతనాలు కలిగిన రెగ్యులర్ కార్మికుల నిష్పత్తి పదేళ్ల కాలంలో 7.7% పాయింట్లు తగ్గిందని 2012 లో 34.6 శాతం ఉండగా, 2022 లో 26.9 శాతానికి తగ్గిందని నివేదిక వివరించింది. దేశాన్ని పట్టిపీడిస్తున్న అతిపెద్ద సమస్య ఆర్థిక అసమానత. జనాభాలోని ఒక్క శాతం మంది వద్ద ఐదింట ఒకవంతు జాతి ఆదాయం పోగుపడి ఉంటోందని అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. జనాభాలో సగం మంది దేశ ఆదాయంలో 13 శాతాన్ని మాత్రమే పొందుతున్నారు. ప్రధాని మోడీ ప్రభుత్వం గత పదేళ్లలో దీనిని నిర్మూలించడానికి ప్రగల్భాలు తప్ప చేసిందేమీ లేదు. ప్రపంచ దేశాలతో పోలిస్తే మన దేశ ఆర్థిక పరిస్థితి భేషుగా ఉందని మోడీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే పైన పటారం లోన లొటారం. ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువగా సామాన్య ప్రజలు సతమతమవుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉద్యోగాలు దొరుకుతున్నాయి. కానీ ఆదాయమే అనుకున్నంత స్థాయిలో ఉండడం లేదు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఇంకా అధ్వాన్నం. పట్టణ ప్రజలు తమ ఆదాయాలు స్తబ్దుగా ఉన్నాయని, ఖర్చులు మాత్రం పెరిగిపోతున్నాయని ఆందోళన చెందుతున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ ఏడాది మార్చి నెలలో 19 ప్రధాన నగరాల్లో నిర్వహించిన సర్వేలో కొన్ని వాస్తవాలు బయటపడ్డాయి. గత ఏడాది కంటే ఈ ఏడాది మార్చి నాటికి సరకుల ధరలు బాగా పెరిగాయని పట్టణ వాసుల్లో 90 శాతం మంది చెప్పారు. దీనివల్ల కుటుంబ ఖర్చులు భరించలేని విధంగా పెరిగాయని వెల్లడించారు. ఉద్యోగాల సంగతి ఎలా ఉన్నా అవసరాలు తీర్చుకోడానికి అనేక ఇబ్బందులు పడవలసివస్తోందని తమ పరిస్థితిని వివరించారు. దేశ ప్రజల్లో 20 కోట్ల మంది దారిద్ర్యరేఖ దిగువన కునారిల్లుతున్నారు. 23 కోట్ల మంది రోజుకి రూ. 375 కంటే తక్కువ ఆదాయంతో జీవితాలు భారంగా గడుపుతున్నారు. మరోవైపు కుబేరులు మరీ కుబేరులవుతున్నారు. ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్ మరోసారి సంపన్నుల జాబితాలో తొలిస్థానంలో నిలిచారు. ఫోర్బ్ సంస్థ విడుదలచేసిన సంపన్నుల జాబితా 2025లో ముందు వరుసలో ఉన్నారు. 342 బిలియన్ డాలర్ల నికర విలువతో ఆయన అగ్రస్థానం దక్కించుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే మస్క్ సంపద 147 బిలియన్ డాలర్లు పెరిగింది. ప్రపంచ కుబేరుడు మస్క్‌కు టెస్లా, స్పేస్ ఎక్స్, ఎక్స్ వంటి ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలు ఉన్నాయి. ప్రస్తుతం యుఎస్ 902 మంది సంపన్నులతో బిలియనీర్ హబ్‌గా కొనసాగుతోంది. చైనాలో 516 మంది బిలియనీర్లు ఉండగా, భారత్‌లో 205 మంది ఉన్నారు. ప్రముఖ భారత వ్యాపారవేత్త ముకేశ్ అంబానీ 92.5 బిలియన్ డాలర్ల సంపదతో ఈ జాబితాలో 18వ స్థానంలో నిలిచారు. ఆసియాలో అత్యంత సంపన్న భారతీయుడిగా కొనసాగుతున్నారు. మరో భారత పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ 56.3 బిలియన్ డాలర్ల సంపదతో 28వ స్థానంలో ఉన్నారు. ఆసియాలో అత్యంత ధనవంతుడైన నాలుగో వ్యక్తి, దేశంలో అత్యంత ధనవంతుడైన రెండో వ్యక్తిగా నిలిచారు. చైనాకు చెందిన జాంగ్ యిమింగ్ 65.5 బిలియన్ డాలర్లతో ఈ జాబితాలోని బిలియనీర్లలో 23వ స్థానం దక్కించుకోగా, అదే దేశానికి చెందిన జాంగ్ షాన్షాన్ 57.7 బిలియన్ డాలర్లతో 26 వ స్థానంలో ఉన్నారు. ఫోర్బ్ బిలియనీర్ల జాబితా ప్రకారం ఈసారి 288 మంది కొత్త వ్యక్తులు ఇందులో చేరారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com